# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 14, మే 2026 | 16 పేజీలు




తాగునీటి సరఫరాలో ఇబ్బందుల్లేకుండా చూడాలి

2 లో..

# గ్రామాల అభివృద్ధికి చర్యలు

రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశుసంక్షేమ శాఖ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వేసవి తీవ్రత నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినందున పద్దుల వారిగా ఖర్చుచేసి అభివృద్ధికి కృషిచేయాలన్నారు. అదేవిధంగా ధాన్యం, మొక్కజోన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అన్ని శాకలు సమన్వయంతో పనిచేసి వచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీల వ్యవస్థలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. దశంలో ఎక్కడా లేని విధంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని కొంతమంది అభివృద్ధి పనులపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నూతన విద్యుత్ లైన్లు ఇతర సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

-రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత సీజన్‌తో పోల్చుకుంటే ఈ సీజన్‌లో వరిధాన్యం, మొక్కజొన్నల దిగుబడి అధికంగా ఉన్నందున క్షేత్రస్థాయిలో సిబ్బందిని, హామాలీలను, లారీలను, ట్రాక్టర్‌ల సదుపాయాల ద్వారా కొనుగోలుచేసిన సరుకును మిల్లులకు తరలించాలన్నారు. అదేవిధంగా పంటమార్పిడిపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటిల్లో

# జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



2వ పేజీలో...

**కాటారం/మలహర్‌రావు, మే 13, ప్రభాతవార్త**
జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కాటారం మండలం కొత్తపల్లి, కాటారం వ్యవసాయ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ








2వ పేజీలో...

# హైదరాబాద్‌లో వైభవంగా సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికల పంపిణీ

**మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు పత్రికలు అందజేసిన దేవాదాయ శాఖ అధికారులు**

**మహాదేవపూర్, మే 13, ప్రభాతవార్త**
రాబోవు పవిత్ర సరస్వతి నది అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు అధికారికంగా ఆహ్వాన పత్రికలను అందజేశారు. దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ, సినిమాటోగ్రఫీ, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిని




# ప్రతిపల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం

**గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం**

**ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**

**అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు**

**రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



సుజాతనగర్, మే 13 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, గ్రామీణ రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం, సర్వారం గ్రామపంచాయతీ పరిధిలోని కంకరమిల్లు నుంచి గోపతండా వరకు రూ. 1 కోటి వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి గ్రామానికి బిటి, సిసి రోడ్ల సౌకర్యం కల్పించాలన్నదే తన లక్ష్యమని, అందుకోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, శక్తివంచన లేకుండా పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ఈ పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తన ప్రయాణం సాగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సహకార సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ఎంపీడీవో భారతి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, పి ఆర్ డిఈ నాగేందర్, ఎంపీఓ శ్రీనివాస్, ఏఓ నర్మదా, ట్రాన్స్కో ఏఈ కిషన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లెనిన్ నాగేందర్, సర్పంచులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నిలిచిపోయిన ధాన్యం

**గన్ని బ్యాగులు కొరత, లారీల సమస్య**

**తరుగుపేరుతో 10 కేజీలు మిల్లర్లు కొర్రి**

**అన్నదాతలకు తప్పని కష్టాలు**





సత్తుపల్లి మే 13 ప్రభాతవార్త

ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి చెమటోడ్చి పండించిన పంట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రోజులు తరబడి ధాన్యం నిల్వలతో కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సొసైటీలు, ఐకేపీలు, డీసీఎంఎస్,లు ద్వారా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు నెలరోజులు గడుస్తున్నప్పటికీ రైతులు కేంద్రాలకు తీసుకెళ్లిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని అట్టి కేంద్రాల వద్ద ధాన్యం రోజులు తరబడి నిల్వ లు పెట్టి అన్నదాత అధికారుల కోసం ఎదురుచూడాల్సి న పరిస్థితి నెలకొంది. దేశానికి రైతే వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదాలతో పాలకులు, ప్రజా ప్రతినిధులు వేదికలపై ప్రసంగాలు చేస్తారే తప్ప రైతుల్ని పట్టించుకునే నాధుడే లేడని రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నారు.

**రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం...**

సత్తుపల్లి మండలంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆరు సొసైటీ కేంద్రాలు ఆధ్వర్యంలో, ఐకెపి, డీసీఎంఎస్ లా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దాదాపు నెల రోజులు అవుతున్నప్పటికీ కేవలం రైతుల దగ్గర అతి తక్కువ శాతం ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేశారని, మిగతాది కేంద్రాల్లో, రోడ్లమీద ధాన్యాన్ని నిలవజేసి విక్రయానికి అధికారుల కోసం ఎదురుచూడాల్సి న పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఆకాశం కారు మబ్బులతో కమ్ముకొని ఉండటంతో అకాల వర్షం వస్తుందేమో అని భయంతో రైతులు భయం గుప్పెట్లో ఉన్నారు. ధాన్యం కేంద్రాల్లో, రోడ్లమీద ఆరబెట్టి న ధాన్యం ఏ సమయంలోనైనా వర్షం వచ్చినట ్లయితే రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో 40 వేల బస్తాలు సిద్ధంగా ఉన్నాయి....ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ ధాన్యం కింటా రూ 2,389 లు, కామన్ ధాన్యం కింటా ధర రూ 2,369 రూపాయలుగా ప్రభుత్వం ధర కేటాయించింది. మధ్య దళారుల బారిన రైతులు పడకుండా ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు ఎంతో ఆశతో అమ్ముదామని ధాన్యాన్ని తీసుకొచ్చి నప్పటికే, గన్ని బ్యాగులు లేవని, మరోవైపు లారీలు రాక ట్రాన్స్పోర్ట్ ఇబ్బందిగా ఉందని , దీనికి తోడు రైస్ మిల్లర్స్ కింటాకు తరుగు పేరుతో 10 కేజీలు కోత విధిస్తున్నారని రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని కాకర్లపల్లి సొసైటీ, గంగారం సొసైటీ, తుంబూరు సొసైటీ, కిష్టారం, సత్తుపల్లి, రేజర్ల, సొసైటీలలో దాదాపు 40 వేల క్వింటాల ధాన్యం కేంద్రాల్లో, రోడ్లమీద కాంటాలు వేయటానికి నిల్వ ఉంచిరైతులు ఎదురుచూస్తున్నారనివారుపేర్కొంటున్నారు. గన్ని బ్యాగులు కొర్రి, లారీల ట్రాన్స్పోర్ట్ సమస్య, తరుగు పేరుతో రైతుల్ని ఇబ్బంది పెడుతున్న తీరు దీనికి తోడు పకృతి సహకరించగా ఏ సమయంలోనైనా గాలి దుమ్ములు, వర్షాలు సంభవిస్తే రైతులు ఇంతకాలం నుండి ఎదురుచూస్తున్న ఆశలు అడియాసలవితాయని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులువేడుకుంటున్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

మొదటి పేజీ తరువాయి..

అభివృద్ధి కోసం 150నుండి 200కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించాలన్నారు.

-ఎంపిక పోరిక బలరాంనాయక్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి సాదించుకోవాలన్నారు.

-ఎమ్మెల్యే మురళినాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో మక్కలు, ధాన్యం కొనుగోళ్లకు సంబందించి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇప్పటికే తక్కువశాతం కొనుగోలు అయిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి గోదాంలను పరిశీలించాలన్నారు.

అనంతరం జిల్లాలో దాన్యం, మక్కలు కొనుగోళ్ల, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు నిర్వహణ, తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు

-జిల్లా ఎస్పి శబరీష్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే పూర్తైన కార్యాలయ పనుల్లో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకొని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్, డిఎఫ్‌వో విశాల్ బత్తుల, మున్సిపల్ చైర్మన్ గుగులోతు జ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపాల్టిల చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి..

పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. రోజుకు రెండు లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు.ఖచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.అక్కడి నుండి మలహార్ మండలం కొండంపేట, కొయ్యూరులోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు, కాటారం తహసీల్దార్ నాగరాజు, సొసైటీ సీఈఓ ఎడ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో వైభవంగా సరస్వతి నది అంత్య పుష్కరాల ఆహ్వాన పత్రికల పంపిణీ

మొదటి పేజీ తరువాయి..

అధికారులు విడివిడిగా కలుసుకున్నారు. పుష్కరాల విశిష్టతను వివరించి, వారికి ఆహ్వాన పత్రికలను సమర్పించి, ఈ మహోత్సవానికి తరలిరావాల్సిందిగా కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ గౌరవ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకి కూడా ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ ఆహ్వాన పత్రికలను అందజేసిన వారిలో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావుతో పాటు ఆర్ జె సి రామకృష్ణ రావు, కాళేశ్వరం దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ, ఆలయ ఈ ఓ మహేష్, ఉప ప్రధాన అర్చకులు ఫనీంద్ర శర్మ తదితరులు పాల్గొని మంత్రులకు, అధికారులకు పుష్కరాల ఆహ్వానాలను శాస్త్రోక్తంగా అందజేశారు. పుష్కరాల విజయవంతానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా మంత్రులు అధికారులకు హామీ ఇచ్చారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

## -జిల్లా అదనపు కలెక్టర్ గణేష్

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



విద్యాభివృద్ధికి ప్రభుత్వం సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుట జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ వై వి. గణేష్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా విద్యా వారోత్స వాల సందర్భంగా నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో బుధవారం సర్పంచులకు, కౌన్సిలర్లకు ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గణేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభించడంతోపాటు పలు రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యా బలో పేతం కోసం ఉచితంగా పాఠశాల స్థాయి అవసరాలతో పాటు మధ్యాహ్న భోజనం, అల్పాహారం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలన్నారు. విద్యాభివృద్ధి తోనే స మాజ అభివృద్ధి సాధ్యమన్నారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామా నందం మాట్లాడుతూ అన్ని వర్గాల విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతూ వసతులతో పాటు బోధన సామాగ్రిని అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాబోయే విద్యా సంవత్సరం తొమ్మిది రకాల కిట్లను అందించుటకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం జరుగుతుందన్నారు. దానికి సర్పంచులు కౌన్సిలర్లు విద్యాభిమానులు చొరవ చూపాలని సూచించారు. ఈ వారోత్స వాల సమావేశంలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, జిల్లా పశు వర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, సీఎంఒ శ్రీనివాస్, డి ఎల్ పి ఓ రాజీవ్ కుమార్, నర్సంపేట ఎంపీడీవో కె.శ్రీనివాసరావు,ఎంఈఒ కొర్ర సారయ్య, జిల్లాలోని వివిధ మండలాల ఎంపీడీవోలు వెంకట శివానంద్, కె. రవీందర్, అద్వైత, ఎంఈఒ లు పాపమ్మ, రవీందర్, అనురాధ, వెంకటేశ్వర్లు, చరణ్ సింగ్,రవి, నరసింహ స్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ లు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ ఉపాధి హామి పథకాన్ని కొనసాగించాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



గతంలో ఉన్న మహాత్మగాంధీ ఉపాధిహామి పథకాన్ని యదావిధంగా కొనసాగించాలని వ్యవసాయ కారిసమక సంఘం జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి అన్నారు. బుదవారం చెన్నారావుపేట ఎంపిడివో శివానందకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీ పనులు చేస్తూ ఉపాధిహామి పనులకు వెళ్తూ జీవనోపాధి పొందుతున్న వ్యవసాయ కార్మికులు జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకని పరిస్థితి ఉందని ప్రస్తుత ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు రోజువారిగా 600 రూపాయలు చెల్లించాలని ప్రస్తుతం తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వమే నేరుగా పాత పద్ధతి ప్రకారం 90 నిధులు విడుదల చేయాలని ప్రతిరోజు కార్మికులను ఇబ్బంది పెట్టే రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని బకాయి పడిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలన్నారు. కూలీలు పనిచేసే స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించాలని ఈనెల 15న జరిగే గ్రామీణ బందులో మండలంలోని వ్యవసాయ కార్మికులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కూలీల కన్వీనర్ మొగులోతుశారద, మండల అధ్యక్షులు బూడిద యాదమ్మ, మండలం అధ్యక్షులు మండల సరూప, మండల కార్యదర్శి బల్లె చంద్రకళ, సహాయ కార్యదర్శి మాదాసి రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థుల కోసం ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలకు రావాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం, దుస్తులు, ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తుందన్నారు. సర్కారు పాఠశాలలో నాణ్యమైన విద్యను అందేవిధంగా చేస్తామన్నారు. విద్యార్థుల సంఖ్యను, పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. 2026 పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉంటాయన్నారు. ఆటపాటలతో విద్యార్థులకు చదివిస్తామన్నారు. విద్యార్థుల స్థాయికి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య పాల్గొన్నారు.

## అమర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు

గూడూరు, మే 13, ప్రభాతవార్త



జమ్మూకాశ్మీర్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ బొమ్మగాని శ్రీనివాస్ అతని స్వగ్రామమైన మండలంలోని సీతానాగారం గ్రామంలో బుధవారం గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. సీతానాగారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ 2005లో సిఆర్‌పిఎఫ్‌లో జవాన్‌గా చేరి ఇటీవల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందాడు. కాగా మూడు రోజుల క్రితం విధి నిర్వహణలో ఉన్న శ్రీనివాస్‌ను ద్విచక్రవాహనం ఢీకొట్టిన ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. కాగా శాఖా పరంగా అన్ని లాంఛనాలు పూర్తి చేసిన అనంతరం శ్రీనివాస్ మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున సీతానాగారం గ్రామానికి తరలించగా అదేరోజు మధ్యాహ్నం గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు మధ్య అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇదిలా ఉండగా శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆయన శవపేటికను మోసారు. మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శ్రీనివాస్ అంత్యక్రియల్లో గూడూరు సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ భుక్య మంగీలాల్, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నీట్ పేపర్ లీకేజీ పై విచారణ జరిపించాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



నీట్ పేపర్ లీకేజీపై విచారణ జరిపి లీకేజీ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ అన్నారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఏఐఎఫ్‌డీఎస్ (అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పాల్గొని రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్)పరీక్ష పేపర్ నిర్వహించడం లో నిర్లక్ష్యం వ్యవహరించడం దేశవ్యాప్తంగా 20 రెండు లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. రాసిన విద్యార్థుల జీవితాలను పేపర్ లీకేజీలు చేసి విద్యార్థులకు భవిష్యత్తు లేకుండా వారి యొక్క ఆశలపై కారం చల్లినట్టు చేసింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి భవిష్యత్తుపై ఆశలు పెట్టుకొని నీట్ పరీక్ష రాశారని అలాంటి కీలక పరీక్షల్లో అవకతవకలు చోటు చేసుకోవడం విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని మండిపడ్డారు. ఈ పేపర్ లీకేజీ బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే జరగడం విడ్డూరంగా ఉందని అన్నారు. నీట్ పరీక్ష పెట్టడంలో బీజేపీ ప్రభుత్వం విఫలం చెందిది అన్నారు. తక్షణమే నీట్ పరీక్ష నిర్వహణ ఆయా రాష్ట్రాలకే ఇవ్వాలని పేపర్ లీకేజీల పై విచారణ జరిపించాలని, ఎన్‌టిఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) రద్దు చేయాలని, విద్యార్థులకు న్యాయం చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## నయాబ్ తాసిల్దార్ ను వెంటనే నియమించాలి

నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త




గత సంవత్సర కాలం నుండి నల్లబెల్లి తాసిల్దార్ కార్యాలయంలో నయాబ్ తాసిల్దారు లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు పరికిరత్నం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు తాసిల్దారు ముప్పుకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. కార్యాలయంలోని నయాబ్ తాసిల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండడం చేత అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని. దీనిపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై దృష్టి పెట్టి వెంటనే నల్లబెల్లి తాసిల్దార్ కార్యాలయంలోని నయాబ్ తాసిల్దారు నియమించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ముచింపుల గ్రామ ఉపసర్పంచ్ బొట్ల దయాకర్,కొయ్యాడ కుమారస్వామి,మంద నరేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో పడి మృతి

గూడూరు, మే 13, ప్రభాతవార్త

మండలంలోని గన్యాచక్రుతండాకు చెందిన బానోతు దేశ్య (85) అనే వృద్ధుడు ప్రమాదవశాత్తు ఆ తండా శివారులోని వ్యవసాయబావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. దేశ్య ఈనెల 12న మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, తండా వాసులు ఆయన కోసం వెతకగా బుధవారం ఉదయం తండా శివారులోని ఓ వ్యవసాయబావిలో దేశ్య మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారని, కుటుంబ సభ్యుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.




## కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన కాటారం నూతన ఆర్డీఓ రవీందర్

**విధుల నిర్వహణలో పారదర్శకత, సమర్థత అవసరం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం, మే 13, ప్రభాతవార్త



కాటారం నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)గా బాధ్యతలు స్వీకరించిన దొనకంటి రవీందర్ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో నూతన ఆర్డీఓ కలెక్టర్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ రవీందర్‌కు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని, విధుల నిర్వహణలో అత్యంత సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు అందించే సేవలలో పారదర్శకత, జవాబుదారీతనం ముఖ్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆర్డీఓ డి. రవీందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ఉన్నతాధికారుల సూచనల మేరకు విధులను నిర్వహిస్తానని కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## మారుమూల గ్రామం నుండి ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్‌గా ప్రేమనగర్ వాసి

**మంత్రి దామోదర రాజనర్సింహ**

**చేతుల మీదుగా నియామక పత్రం**

మహాముత్తారం, మే 13, ప్రభాత వార్త



కృషి, పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని నిరూపించింది మారుమూల ప్రాంతానికి చెందిన ఒక సాధారణ గిరిజన యువతి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని అత్యంత వెనుకబడిన ప్రేమనగర్ గ్రామానికి చెందిన జాటోత్ దేవి బాయి రాజు నాయక్ దంపతుల ఏకైక కుమార్తె జాటోత్ అఖిల నర్సింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించి మండల కీర్తిని చాటింది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆమె హైదరాబాద్‌లో నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగ నియామక పత్రాన్ని (ఆర్డర్ కాపీ) అందుకున్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి కూలీనాలీ చేస్తూ చదివించినప్పటికీ, అఖిల చిన్ననాటి నుంచే చదువుపై ఎంతో శ్రద్ధ వహించింది. తల్లిదండ్రుల కష్టాన్ని కళ్లజూసిన ఆమె, తాను ఎంచుకున్న నర్సింగ్ వృత్తిపై నమ్మకంతో నిరంతరం శ్రమించింది. జోనల్ స్థాయిలో తీవ్ర పోటీని అధిగమించి, నర్సింగ్ ఆఫీసర్ ఉద్యోగం సాధించి తన కలను నిజం చేసుకుంది. అఖిల ప్రభుత్వ ఉద్యోగం సాధించి నియామక పత్రంతో గ్రామానికి చేరుకోవడంతో ప్రేమనగర్ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అఖిలను శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. చదివిన చదువు ఎప్పుడూ వృథా పోదని, ప్రపంచంలో చదువుకు మించిన జ్ఞాన సంపద, ఆస్తి మరొకటి లేదని, చదువు మనిషిని ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని అఖిల నిరూపించింది అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ చదువును నిరక్ష ్యం చేయకుండా కొనసాగించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాటోత్ అఖిలను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మారుమూల పల్లె నుంచి ఒక యువతి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

## తాలు, తడక పేరుతో రైతులను దోపిడీకి గురి చేస్తే సహించేది లేదు

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తాలు, తడక పేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తే ఎంతమాత్రం సహించేదిలేదని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మిల్లర్లను హెచ్చరించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం, మక్కలు కొనుగోలుపై రెవిన్యూ, పౌరసరఫరాలు, పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయ, మార్కెటింగ్ రవాణ, డిఆర్డిఓ, సహకార, పంచాయతీరాజ్, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు ట్రక్ షీట్ ఇవ్వకపోవడం పట్ల రైతుల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 30 రోజులు దాన్యం, మక్కల కొనుగోలులో చాలా ప్రతిష్టాత్మమని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుందని తెలిపారు. సమావేశాల్లో మాట్లాడుకున్నది క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటా వేసిన తదుపరి రైతుకి ఏమి సంబంధమని, ట్రక్ షీట్ జారీ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని, దాని వల్ల రైతుల ఇబ్బందులకు గురి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఫల్యం జరుగుతుందని అందుకు ఆయా శాఖల



అధికారులు బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. తాలు పేరుతో అబద్ధాలు ఆడొద్దని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వరి కోత యంత్రాల యజమానులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. తాలు, తరుగులు తీయొద్దని మిల్లర్లుకు పలుమార్లు చెబుతున్నప్పటికీ పట్టించుకోకుండా నిరక్ష ్యంగా వహిస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మీ సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం కానీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే ఎంత మాత్రం ఉపేక్షి ంచేది లేదని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన తదుపరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, మిల్లర్లదే బాధ్యతని కాంటా అయ్యేంత వరకు మాత్రమే రైతు బాధ్యతని తెలిపారు. అకాల వర్షాలకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులను ఎందుకు ఇబ్బందులు గురి చేస్తున్నారని అని ప్రశ్నించారు. ఇది రైతు చేసిన పాపమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదాము, రవాణా, కాంటా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రవాణాలో ఇబ్బందులు కల్పిస్తే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రవాణాలో ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఇదే చివరి వార్నింగ్ అని హెచ్చరించారు. రైతులకు 48 గంటల్లో నగదు జమ చేసేందుకు కొనుగోలు జరిగిన వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. రైస్ మిల్లులు వద్ద దాన్యం దిగుమతి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంతకుమారి, పౌరసరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, వ్యవసాయ అధికారి బాబూరావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రమణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డిఓ బాలకృష్ణ, సహకార అధికారి వాలియా నాయక్, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల మరో పితానికి చర్యలు

**భూపాలపల్లి ఎమ్మెల్యే**

**గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక విద్యా వారోత్సవాల రోజు వారి కార్యాచరణ కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచ్ లతో వర్క్ షాప్ నిర్వహించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలన్న లక్ష ్యంతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఒక ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలల్లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వసతి గృహల్లోని విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు



పెంచినట్లు తెలిపారు. సర్పంచులు తమ తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేసి విద్యాబోధన, మెనూ అమలును పరిశీలించాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపైందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ వ్యవస్థ చాలా పటిష్టమైనదని, అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన తెలిపారు. పాఠశాలల్లో క్రీడా స్థలాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పఠనాశక్తిని పెంపొందించడమే కాకుండా ఉద్యోగాలు సాధనకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. విద్యా వ్యవస్థను బలిపేతం చేయడమే ప్రభుత్వ లక్ష ్యమని ఈ క్రమంలో ఎక్కడైనా తప్పులు జరిగితే ఉపేక్షి ంచేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలల మీద నుండి విద్యుత్ లైన్లు వెళ్తుంటే అట్టి జాబితాను అందజేయాలని వాటిని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు చేయాల్సి న కార్యక్రమాలను నిర్దేశించినట్లు తెలిపారు. విద్య మీద సర్పంచులు ఫోకస్ పెట్టి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టి పాఠశాలలను సుందరీకరణ చేసినట్లు తెలిపారు. జిల్లాలో యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించామని, విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి మన జిల్లాకు, రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షి ంచారు. విద్యా వైద్యంపై ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెడుతున్నట్లు ఆయన సూచించారు. ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్షి ్మ, డిఆర్ఓ వసంతకుమారి, గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్ని మండలాల ఎంఈఓలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం బాధితురాలి ఆత్మహత్యాయత్నం

వర్ధన్నపేట/మే 13 ప్రభాత వా



త్తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ఎదుట బాధితురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసుల తీరుపై నిరసనగా జాతీయ రహదారిపై ఆత్మహత్యాయత్నం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ముందున్న జాతీయ రహదారి 563 పై బాధితురాలు సపావత్ మోనిక (34) తన భర్త సురేష్ ముగ్గురు పిల్లలు అయిన తరువాత తనను కాదని ఇంకో అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని తనను వదిలి పెట్టాడని తనకు న్యాయం చెయ్యాలని పోలీసులను కోరిన పట్టించుకోకపోవడమేకాక తనను ఇబ్బంది పెడుతున్న నిందితుడికి పోలీసులు సహకరిస్తున్నారని ఆవేదన. అయితే సురేష్ మరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కాకుండా, ఆ విషయంలో అడ్డువచ్చాడనే కోపంతో మోనిక తండ్రిని హత్య చేశాడు. ఈ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన సురేష్, ప్రస్తుతం తన పిల్లలను బలవంతంగా తీసుకువెళ్లి మోనికను వేధిస్తున్నట్లు సమాచారం.

స్టేషన్ ఆవరణలోనే సురేష్ తనపై దాడి చేసినా పోలీసులు మోనంగా ఉన్నారని మోనిక కన్నీటి పర్యంతమయి. పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మోనిక ఒక్కసారిగా జాతీయ రహదారి 563 పైకి వెళ్లి వాహనాలకు అడ్డంగా నిలబడి ఆత్మహత్యాయత్నం చేశారు. వెంటనే ఆమె తమ్ముడు హరి కూడా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కుని వారిని వారించారు.

మాకు న్యాయం జరగాలి..

లేదంటే ఇక్కడే ప్రాణాలు వదులుతాం అంటూ మోనిక రోడ్డుపైనే సీఐ శ్రీనివాస్ కాళ్లపై పడి తనకు న్యాయం చేయాలని వేడుకుంది. స్పందించిన సీఐ, స్టేషన్‌కు వచ్చి మాట్లాడితే తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించి స్టేషన్‌లోకి వెళ్లారు. నిందితుడికి రాజకీయ అండదండలు ఉండటం వల్లే పోలీసులు కేసును నీరుగారుస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది.

# యువత స్వయం ఉపాధితో రాణించాలి: ఎమ్మెల్యే గండ్ర



వెంకటాపూర్: (రామప్ప) ప్రభాతవార్త ::

గ్రామీణ ప్రాంతాల్లో యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్ఆర్) అన్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నారాయణగిరి పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ ట్రేడర్స్ దుకాణాన్ని బుధవారం ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు రావడం వల్ల ప్రజలకు అవసరమైన సరుకులు, సేవలు గ్రామంలోనే అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. యువత కేవలం ఉద్యోగాల కోసమే వేచి చూడకుండా, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. షాప్ యజమాని గూటోజు కృష్ణను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి, వ్యాపారంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు వ్యాపార నిర్వాహకులు పాల్గొన్నారు.

# జనగణన పై ప్రచార జా త

నిడమనూరు ప్రభాతవార్త మే 13

కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బుధవారం నిడమనూరులో ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఈ సందర్భంగా మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో ఎ న్యూ మా రే టర్ ల కు ప్రజలు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఆఫీజ్, సీనియర్ అసిస్టెంట్ మోహనకృష్ణ, జిపిఓ సైదులు, ధనపాల్ రెడ్డి గోవిందమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం నీట్ పరీక్ష నిర్వహణలో బీజేపీ విఫలం

## ప్రశ్నాపత్రం లీక్ లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బిఆర్ఎస్ పట్టణ మహిళ కమిటీ కన్వీనర్ కడారి జ్యోతి

పరకాల మే 13 (ప్రభాత వార్త )



కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని బిఆర్ఎస్ పట్టణ మహిళ కమిటీ కన్వీనర్ కడారి జ్యోతి ఒక ప్రకటనలో అన్నారు. నీట్ పరీక్ష నిర్వహణలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోసం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ పరీక్ష నిర్వహణలో ప్రశ్నాపత్రం లీకేజీ కావడం కేంద్ర ప్రభుత్వందే పూర్తి నిర్లక్ష్యం అని అన్నారు. దీనిపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరుసగా ప్రశ్నపత్రాల లీకేజీలతో, పారదర్శకత లోపించడం వల్ల విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే యువత జీవితాలతో రాజకీయాలు చేయకుండా, కేంద్ర ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష వ్యవస్థలో పూర్తి పారదర్శకత, భద్రత, జవాబు దారీతనం తీసుకురావడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని అన్నారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైందన్నారు. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారిందన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందన్నారు. సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలని పేర్కొన్నారు.

# అశోక్‌కు నివాళులు



ధర్మసాగర్, మే 13( ప్రభాతవార్త ):

హనుమకొండ జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,బట్టుపల్లి గ్రామానికి చెందిన బొందుగుల అశోక్ మరణించగా సంఘ నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు బాస్కె దశరథం ,ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఇమ్మడి రాజు,జేరిపోతుల దేవేందర్,గండు సత్యం,శెట్టి అశోక్ కలిసి బొందుగుల అశోక్ పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అశోక్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడని,ఆయన సేవలు మరువలేనివని నాయకులు పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,కుటుంబానికి ధైర్యం చేకూరాలని ఆకాంక్షించారు.

# ఆత్మీయుడు సోని ని కోల్పోవడం తీరని లోటు

కాజిపేట్ మండల్ మే13(ప్రభాతవార్త)



ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం.వినయ్ భాస్కర్ భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎండీ,సోనీ భాయ్ అకాల మరణం తీరని లోటు అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయుడు ని కోల్పోవడం తీరని లోటని, సోనీ వంటి నిబద్ధత కలిగిన నాయకుని మృతి పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని నష్టం అని తెలిపారు. సోనీ కుటుంబానికి అండగా ఉంటానని, అధైర్యపడవద్దని భరోసానిచ్చారు.

# వాస్తవాల ఆధారంగానే విమర్శలు ఉండాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయబద్ధమైన విమర్శలను, పత్రికా పరిశీలనను జిల్లా యంత్రాంగం స్వాగతిస్తుందని బుధవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొంది. ఐతే విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, కల్పిత ఆరోపణలు చేయరాదని ఈసందర్భంగా స్పష్టం చేసింది. నమోదైన పాలనా చర్యలను “నిరంకుశం”గా అభివర్ణించడం వాస్తవాలకు విరుద్ధమని తెలిపింది. హైకోర్టు ధ్రువీకరణతో రాజ్యాంగబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించడం కొనసాగిస్తామని జిల్లా యంత్రంగం ప్రకటన ద్వారా పేర్కొంది.

# ధాన్యంకొనుగోలు కేంద్రం తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్



బచ్చన్నపేట, మే 13 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని చినరామచర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన మిత్రమిల్లు ఐకేపి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ బెన్‌షాలోం పరిశీలించారు. రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం నాణ్యత, తూకాలు, నిల్వవిధానాలు, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యంకొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి, చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు హుస్సేన్, ఏపీఎం రవి, ఆర్ఐ వంశీ, జిపివో సూర్యప్రకాష్ అధికారులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్ష పదవిని



# దళితనాయకునికే కేటాయించాలి

జనగామ, మే 13 ప్రభాతవార్త :

జనగామలోని డీసీసీ కార్యాలయంలో బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ అనుబంధ దళితసంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. బచ్చన్నపేట మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష పదవిని దళిత నాయకునికే కేటాయించి, ఈ ప్రాంత దళితుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలని వారు కోరారు.

దళితులకు పార్టీలో సముచితస్థానం కల్పిస్తే మండలంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధనలో భాగంగా ఈనిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పడమటి కేశ్వాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, కొడవటూరు టెంపుల్ మాజీ డైరెక్టర్ మొద్దు బాలభాస్కర్, బచ్చన్నపేట మండలకాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కళ్లెంరమేష్, మండల కాంగ్రెస్ నాయకులు బొట్టుగణపతి, బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బందారం క్రాంతి, అల్వాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ ఫోకస్

**ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశాలు.**

**మిల్లులకు వెంటనే తరలింపుపై అధికారులకు కలెక్టర్ ఆదేశం.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు మండలం జంగాలపల్లి గ్రామంలోని వెన్నెల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు బుధవారం పరిశీలించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తేమ శాతం, తూకం ప్రక్రియ, రికార్డులు, ఆన్‌లైన్ ఎంట్రీలు, లారీల అందుబాటు వంటి అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యం నిబంధనలకు అనుగుణంగా ఉంటే వెంటనే కొనుగోలు చేయాలని, మిల్లర్లు ఆలస్యం లేకుండా అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హమాలీలు, లారీలను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఇంచర్ల గ్రామ శివారులో నిర్మిస్తున్న జిల్లా సమాఖ్య భవన పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.







# ములుగు వార్త

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలం లోని లక్ష్మీపురం, ముప్పన పల్లి గ్రామాల్లో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. లక్ష్మీపురం గ్రామపంచాయతీ మైదానంలో ఉదయం 8 గంటలకు, ముప్పనపల్లి ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలపై విన్నపాలను అధికారులకు అందజేయాలని కోరారు. ప్రజా దర్బార్‌కు జిల్లా స్థాయి అధికారులు, ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

**ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో.**

**దరఖాస్తులకు మే 19 వరకు గడువు.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు వసతి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో తెలిపారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఏటూరునాగారం ఆధ్వర్యంలో వివిధ రంగాలలో 75 నుండి 178 రోజుల వరకు శిక్షణ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్లతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఏటూరునాగారంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీ థెరపీ, హెయిర్ డ్రెస్సింగ్ కోర్సులు, వరంగల్‌లో సాఫ్ట్‌వేర్ డెవలపర్, డేటా ఎంట్రీ, ఫైబర్ టెక్నీషియన్ తదితర కోర్సులు, కాటారంలో సోలార్ పంప్, టూ వీలర్ సర్వీస్, ఏసీ ఫీల్డ్ టెక్నీషియన్, డిజిటల్ సేల్స్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ పత్రాలతో మే 19లోపు ఐటిడిఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9490341911, 8008932159, 7981633716 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సాంస్కృతిక వైభవం ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంపత్ రావు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్న "ములుగు సాంస్కృతిక వైభవం" ఉత్సవాల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు బుధవారం పరిశీలించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేదిక ప్రాంగణం, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్సవాలకు హాజరయ్యే కళాకారులు, విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలకు తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సిద్ధార్థ రెడ్డి, వెంకయ్య, తహసీల్దార్ విజయభాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ములుగు వైభవం ఉత్సవాలకు పేర్ల నమోదు ప్రారంభం

**మే 18 వరకు దరఖాస్తులకు అవకాశం.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో మే 20 నుంచి 22 వరకు నిర్వహించే ములుగు సాంస్కృతిక వైభవం" ఉత్సవాల్లో పాల్గొన దలిచిన ప్రజలు, కళాకారులు, క్రీడాకారులు, విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు కోరారు. వాలీబాల్, చెస్, క్యారమ్స్‌తో పాటు రంగోళి, మెహందీ, హెయిర్ స్టైల్, గిరిజన నృత్యాలు, కవి సమ్మేళనం, ఫుడ్ స్టాళ్ల తదితర పోటీల్లో పాల్గొనే వారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ములుగు అభివృద్ధి", "ప్లాస్టిక్ రహిత ములుగు", "డ్రగ్స్ రహిత ములుగు" అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు కూడా టీమ్‌ల నమోదు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు మే 18 సాయంత్రం 5 గంటలలోపు వాట్సాప్ లేదా ప్రత్యక్షంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ధర్మ నాయక్ - 7032153610, రామ్మోహన్ - 7207503775 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే ఐజేయు తోనే సాధ్యం

**చిట్యాల, మే 13, ప్రభాతవార్త**



జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం వల్లే పరిష్కారం అవుతాయని జర్నలిస్టులంతా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు లో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న అన్నారు. బుధవారం యూనియన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుండి మండల కేంద్రాల వరకు పనిచేసే జర్నలిస్టులకు అధిక సంఖ్యలో అక్రిడియేషన్ కార్డుల మంజూరుకు ఎనలేని కృషి చేసిన సంఘం టీయుడబ్ల్యూజే ఐజేయు అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో యూనియన్ నాయకులు చర్చలు జరుపుతున్నారని, త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరవు తాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులందరూ సభ్యత్వాలను స్వీకరించాలని బయన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరిపల్లి శ్రీనివాసులు, నాయకులు మిరియాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ల మల్లేష్, సురేపెల్లి సూర్యనారాయణ, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే

**చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థి బత్తుల శశాంక్ పదవ తరగతిలో 561 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయనను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విద్యార్థిని ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం, స్నాక్స్, రాగిజావ వంటి పోషకాహారాన్ని అందిస్తున్నదని తెలిపారు. విద్యతో పాటు క్రీడారంగంలో కూడా ప్రభుత్వం విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేశం, ఎంఈఓ పానుగోత్ సైదానాయక్, బత్తుల చిన్న మల్లయ్య పాల్గొన్నారు.



## వార్త కథనానికి దిగివచ్చిన అధికారులు

**పసర నాగారంలో లీకేజీల మరమ్మతు పనులు షురూ.**

**ప్రజల ఒత్తిడికి ఫలితం**

**పసర నాగారంలో లీకేజీల సరిచేత పనులు మొదలు.**

**అడుగడుగునా లీకేజీలకు చెక్..**

**పనులు ప్రారంభించిన పంచాయతీ.**







**గోవిందరావుపేట ప్రభాత వార్త** పసర నాగారం గ్రామంలో తాగునీటి పైప్‌లైన్‌ల నుంచి అడుగడుగునా లీకేజీలు వస్తున్నాయని, వందల లీటర్ల నీరు వృధాగా రోడ్లపై పారుతోందని వార్తా కథనం వెలువడింది.వార్త ప్రచురితమైన వెంటనే పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు స్పందించారు. గ్రామంలో లీకేజీల మరమ్మతు పనులను నేడు బుధవారం నుంచి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుంటు న్నామని, త్వరలోనే పనులు పూర్తి చేసి నీటి వృధాను అరికడతామని, సర్పంచ్, అధికారులు హామీ ఇచ్చారు.

# మండలంలో ముగిసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు

**యువత మద్యం మత్తు వీడి క్రీడల వైపు రావాలి.**

**క్రీడలతోనే యువత భవిష్యత్తు బాగుపడుతుంది..**

**రంగాపూర్ ప్రథమ స్థానం.. ఇప్పలగడ్డకు ద్వితీయ స్థానం..**

**ఫ్రుట్ ఫారం కు కన్సోలేషన్ బహుమతి..పసర ఎస్సై తాజుద్దీన్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** యువత మద్యం, మత్తుకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి పెట్టాలని పసర ఎస్సై తాజుద్దీన్ పిలుపునిచ్చారు. గోవిందరావుపేట మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ముగిశాయి. ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సూచనల మేరకు, డిఎస్పీ,సిఐ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. పోటీల్లో రంగాపురం జట్టు ప్రథమ స్థానం, ఇప్పలగడ్డ జట్టు ద్వితీయ స్థానం సాధించాయి. ఫుట్బారం జట్టుకు కన్సోలేషన్ బహుమతి లభించింది. విజేతలకు ఎస్సై తాజుద్దీన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, "యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి. మీ బంగారు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. మండల స్థాయిలో రాణించిన క్రీడాకారులు ములుగు జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లోనూ ప్రథమ స్థానం సాధించి మన మండలానికి పేరు తేవాలి" అని సూచించారు. క్రీడాకారులకు మంచి భోజన వసతి కల్పించారు. ఆదినారాయణ, శ్రీనివాస్, కృష్ణ తదితరులు క్రీడాకారులకు మెమెంటోలు అందజేశారు.

# పసర పంచాయతీ నిర్లక్ష్యం

**నెలల తరబడి కడగని తాగునీటి ట్యాంకులు**

**పసర గ్రామంలోని ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మంచినీటి ట్యాంకులే మురికికి నిలయంగా మారాయి.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మొత్తం 8 వాటర్ ట్యాంకులను కడిగి కొన్ని నెలలు అవుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అసలు పరిస్థితి ఏంటి?

గ్రామంలో సహా మొత్తం 8 చోట్ల ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి 15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలి. కానీ పంచాయతీ సిబ్బంది గత 4 నెలలుగా ట్యాంకుల వైపు కన్నెత్తి చూడలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్యాంకుల మూతలు సరిగా లేకపోవడంతో చెత్తాచెదారం, పక్షుల రెట్టలు నీటిలో కలుస్తున్నాయి. లోపల నాచు పట్టి, నీరు పసుపు రంగులో వస్తోందని మహిళలు వాపోతున్నారు.

### ప్రజల ఆవేదన

"పిల్లలకు ఈ నీళ్లు ఇస్తే జ్వరాలు, కడుపునొప్పులు వస్తున్నాయి. మినరల్ వాటర్ కొనే స్తోమత మాకు లేదు. పంచాయతీకి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు" "ట్యాంకు కడగాలంటే సిబ్బంది లేరు అంటారు. మరి పన్నులు కట్టేటప్పుడు మాత్రం ఇంటికి వస్తారు" అని యువకుడురమేష్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.




### అధికారుల స్పందన

దీనిపై పంచాయతీ కార్యదర్శి కొర్నిబెల్లి సతీష్ వివరణ కోరగా, "సిబ్బంది కొరత ఉంది. అయినా వారం రోజుల్లో అన్ని ట్యాంకులను శుభ్రం చేయిస్తాం. నీటి శాంపిల్స్ కూడా టెస్ట్‌కు పంపిస్తాం" అని హామీ ఇచ్చారు.అధికారులు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటారో, లేక మళ్లీ నిర్లక్ష్యం కొనసాగిస్తారో వేచి చూడాలి. అప్పటివరకు పసర ప్రజల ఆరోగ్యం గాలిలో దీపమే.

# ఏజెన్సీ ప్రాంత చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి

**న్యాయకళాశాల సాధన సదస్సు విజయవంతం చేయండి...**

**మే 24 న జరగబోయే మహా గర్జన సదస్సును ఆదివాసి యువత అధిక సంఖ్యలో రావాలని జీఎస్పీ పిలుపు....**

**ప్రభాత వార్త వాజేడు** న్యాయ కళాశాల సాధన సదస్సు విజయవంతం చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కోరారు. బుధవారం వాజేడు మండల వ్యాప్తంగా ఆదివాసి గ్రామాలను విస్తృత స్థాయిలో పర్యటించిన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి వాజేడు మండలం కోయవీరాపురం గ్రామంలో సమావేశమై,ఈ సంధర్భంగా మాట్లాడుతూ. ఆదివాసులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ కన బరుస్తుందని, ఏజెన్సీ ప్రాంత చట్టాలను అమలు పరచడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాల అమలు కోసం మరియు ఆదివాసి రక్షణ, ఆదివాసి అస్తిత్వం కోసం ఆదివాసి యువత యువకులు ఉద్యమ బాట పట్టాల్సిన సమయం వచ్చిందని ఆయన తెలిపారు. ఆదివాసి జీవన విధానం మెరుగుపడాలంటే భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ,మే 24న వాజేడు మండలంలో జరగబోయే గోండ్వాన న్యాయ కళాశాల సాధన సదస్సుకి ఆదివాసి,యువతి,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సాధన సదస్సుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, ఆదివాసీ నాయకులు బోదేబోయిన సురేష్, పద్దం సుధాకర్, కారం రాజబాబు, కారం నవీన్ తదితరులు





# ఏటూరునాగారం వార్త

## విజయవంతమైన వాలీబాల్ టోర్నమెంట్స్

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



గత మూడు రోజుల నుండి వెంకటాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం నాటితో విజయవంతంగా ముగిసాయి. మండల పరిధిలోని పలు గ్రామాల వాలీబాల్ జట్లు 14 టీములు రాగా ప్రథమ బహుమతి బూరుగుపేట గ్రామ జట్టు గెలుచుకుంది. రెండవ బహుమతి వెంకటాపూర్ జట్టు కాగా తృతీయ బహుమతి అందుగుల మీది గ్రామం జట్టు సాధించింది. కాగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు సాధించిన జట్లకు ఎస్సై చల్ల రాజు నగదు తో పాటు షీల్డ్ లు మెమొటేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజెసి అభినందించారు.

## జిపి లో నూతన గృహల నమోదు ప్రక్రియ ప్రారంభం

**ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు**

**సర్పంచ్ శ్రీలత**



**ప్రభాతవార్త ఏటూరునాగారం మే 13:** ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో గల 16 వార్డుల్లో నిరుపేద మధ్యతరగతి ప్రజలు తమ నూతన గృహాల నమోదు లేనటువంటి యజమానులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో లో ఇంటి నెంబర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు .గ్రామపంచాయతీకి నేరుగా వచ్చి దరఖాస్తు అందజేస్తే వారికి ఇంటి నెంబర్ను పది రోజులలో వారికి ఇంటికి చేరే విధంగా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులు వారి ఇండ్లను బై నెంబర్లు కూడా తీసుకునే అవకాశం కల్పించడం జరుగుతుంద ని సంబంధిత వార్డు నెంబర్ తో కలిసి సమాచారాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి కి ప్రజలు అందించాల్సిందిగా సూచించారు. . గ్రామపంచాయతీ నిర్దేశించిన రుసుము చెల్లించి ఇంటి నెంబర్ పొందగలరని ఆమె పేర్కొన్నారు.

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**భూపతి శ్రీనివాస్ బీసీ ఉద్యమ నాయకులు**

**శాలిగౌరారం, ప్రభాతవార్త, మే 13** మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి లోబర్చుకొని లైంగిక దాడి చేసిన కేసులో బండి సంజయ్ కొడుకు పై ఫోక్సో కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని శాలిగౌరారం బీసీ ఉద్యమ నాయకులు భూపతి శ్రీనివాస్ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.అధికారాన్ని అడ్డుపెట్టుకొని కొడుకును తప్పించి కాపాడుకోవాలని ప్రయత్నంలో బాలిక తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.సామాన్యునికి ఒక న్యాయం కేంద్రమంత్రి కొడుకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.ఇలాంటి కేసులో ఒక సామాన్య యువకుడు ఉంటే థర్డ్ డిగ్రీ చేసి చిత్రహింసలు పెట్టి లేని సెక్షన్ల కింద కూడా కేసులు బనాయించి జైలుకు పంపే పోలీసు వ్యవస్థ, ప్రభుత్వాలు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు మాత్రం నోటీసులు ఇచ్చి రాచ మర్యాదలు చేసుకుంటూ దోషులను కేసు నుండి కాపాడాలని చూస్తున్నారని అన్నారు.మా బిడ్డపై అఘాయిత్యం జరిగిందని బాధితులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినప్పటికీ ఇప్పటివరకు బండి భగీరథ పై కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తూ బాధితులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,ఇప్పటికైనా బండి భగీరథ్ ని అరెస్ట్ చేసి చేసి కఠినంగా శిక్షించి బాలికకు న్యాయం చేయాలని అన్నారు.

# ప్రజా జీవితంలో ఉన్నవారు పారదర్శకంగా ఉండాలి

**చట్టాలు అమలు చేసే వారు**

**ఇంకా నిబద్ధత తో ఉండాలి**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**ఏనుగుల రాకేష్ రెడ్డి**



**మే 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ప్రజా జీవితంలో ఉన్నవారు పారదర్శకంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు అయ్యింది, కానీ చర్యలు లేవు అని అన్నారు. బండి సంజయ్ గారితో కలిసి పని చేశా బీజేపీ లో 13 ఏళ్ళు పని చేశా భారతీయ జనతా పార్టీ స్థాయి దిగజారిపోయింది. ఆ పార్టీ కేంద్ర మంత్రి కొడుకు తప్పించుకుపోయాడు అని స్టేట్మెంట్ వస్తోంది. నాకు ఉన్న బీజేపీ మిత్రుల సమాచారం ప్రకారం బండి ఇష్యూ తో బీజేపీ పార్టీ నేతలు ఇబ్బంది పడుతున్నారు. ఒక అమ్మాయి కంప్లైంట్ చేయడానికి వస్తే 8 గంటలు పోలీసులు వెయిట్ చేయించారు. ఆ సమయంలో బాధితురాలిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ చర్యపై పోలీసులు సమాధానం చెప్పాలి ఇటు బండి సంజయ్ అటు రేవంత్ రెడ్డి లు రాజ్యాంగం పై ప్రమాణం చేసి మరి రాజ్యాంగంలో పోక్సో నిందితులను అరెస్ట్ చేయొద్దని ఉందా ? బండి రేవంత్ ఆర్ఎస్ బ్రదర్స్. .. ప్రజల సమస్యల విషయంలో ఇద్దరు ఒకేలా ఆలోచిస్తారు. బండి భగీరత్ కేసు విషయంలో ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోంది. బండి సంజయ్ గారు అమ్మవార్లు గమనిస్తున్నారు. బండి సంజయ్ సమాధానం చెప్పాలి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి అని అన్నారు. బండి భగీరత్ తప్పిపోలేదు దారి తప్పాడు. బండి భగీరథ్ ను కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. పొన్నం ప్రభాకర్ తప్ప ప్రభుత్వంలోని ఏ పెద్దలు మాట్లాడడం లేదు. బండి ఇష్యూ కి పార్టీ కి సంబంధం లేదు, అనడం ఎంతవరకు సమంజసం. ఈ ప్రెస్ మీట్ లో మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్, నాయకులు నరెడ్ల శ్రీధర్, కుమార్, పానుగంటి శ్రీధర్, రాజ్ గోపాల్, గంద్రకోట రాకేష్ యాదవ్, ప్రశాంత్, రాజేందర్, గువ్వ రాజేష్, సుమన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం రీజియన్ నూతన కమిటీ ఎన్నిక

**రాష్ట్ర డిప్యూటీ జనరల్**

**సెక్రటరీ గడ్డం తిరుపతి**



**ఏప్రిల్ 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం తిరుపతి హనుమకొండ నుండి ప్రకటన విడుదల చేస్తూ టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం రీజినల్ కమిటీ మహాసభ ఖమ్మం పట్టణంలో నిర్వహించడం జరిగింది అని స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ ప్రతినిదిలుగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంఠం కృష్ణ, రాష్ట్ర కమిటీ సలహాదారులు సుభాష్ , రాష్ట్ర అధికార ప్రతి పాకాల ప్రభాకర్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం తిరుపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ పాల్గొని ఖమ్మం రీజినల్ కమిటీని ఎన్నిక చేయడం జరిగిందని అన్నారు. ఎన్ నాగయ్య రీజినల్ కార్యదర్శి, జీ. కృష్ణ రీజినల్ ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ జై రవి, డిప్యూటీ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం రవి, ఉపాధ్యక్షులు ఏ సుధాకర్, లను నియమిస్తూ రీజనల్ కమిటీలో ఉన్నటువంటి మిగతా కమిటీ సభ్యులను ఎన్నిక కాబడిన వారి ఆధ్వర్యంలో రీజినల్ సభ్యుల సమ్మతం మేరకు కమిటీని పూర్తి నిర్మాణం చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజన్లో ఉన్న అన్ని డిపోల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో కంఠం కృష్ణ (స్టేట్ జనరల్ సెక్రెటరీ )మాట్లాడుతూ టీజీ ఆర్టీసీ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (2409/90 మెర్జ్ 1068/13 ) సభ్యులందరూ సహృదయ స్నేహపూర్వక కలయికతో ఒక తాటిపై ఉంటూ గత 36 సంవత్సరాల నుండి ఐక్యమత్యాన్ని చాటుతూ ఎన్నో హక్కులు సాధించుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం తిరుపతి మాట్లాడుతూ కొన్ని విచ్చిన్నకర శక్తులు ఉద్యోగుల ఐక్యతను జీనించుకోలేక పోతున్నారని అన్నారు. సంఘాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారని వారి పట్ల సంఘ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఐక్యతతో ఇక ముందు కూడా కలిసికట్టుగా సంఘాన్ని మరింత బలోపాతం చేయడానికి అందరూ కృషి చేయాలని అన్నారు.

# సామాన్యుడికి ఒక చట్టం కేంద్ర మంత్రి కుమారుడికి మరో చట్టమా?

**కాజిపేట్ మండల్ మే13(ప్రభాతవార్త)**



వర్ధన్నపేట్ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను అరెస్ట్ చేయకుండా రక్షి స్తున్న రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర బీజేపీ, అధికార మదంతో కేసులను నీరుగార్చడం మహిళా లోకానికే అవమానం. న్యాయం అందరికీ ఒక్కటే ఉండాలి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలితెలంగాణ రాష్ట్రంలోసామాన్యులకు ఒచట్టం. ప్రముఖులకు మరో చట్టం అమలవుతుందా? అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, ఆరూరి. రమేష్ ప్రభుత్వాన్ని, ప్రశ్నించారు . కేంద్రమంత్రి బండి. సంజయ్‌కుమారుడు, బండి భగీరథ పై నమోదైన పోక్సో కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో అరూరి రమేష్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయమాట్లాడుతూ. దేశంలో ఎక్కడ ఫోక్సో కేసు నమోదు అయినా ఆ నిందితులను వెంటనే అరెస్టు చేసి విచారణ వేగవంతంగా పూర్తి అవుతుందని. కానీ బండి సంజయ్ కొడుకు విషయంలో మాత్రం ప్రత్యేక చట్టాలు అమలు అవుతున్నట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రికి. భారతీయ జనతా పార్టీకి లోపాయికారి ఒప్పందం వల్లే బండి భగీరథ విషయంలో ఇంకా అరెస్టు జరగలేదని విమర్శించారు. కేసును నీరు గార్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిందని. రాష్ట్రంలో జరిగే ప్రతి పోక్సో కేసు పై సిట్ వేసి విచారణ చేస్తారా. ? అంటూ విమర్శించారు. కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ సామాజిక బాధ్యతగా. బేషరతుగా తన కుమారుడిని పోలీసుల ఎదుట హాజరు పరిచి విచారణకు సహకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేసును నీరుగార్చాలని ప్రయత్నాలు చేస్తే కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుంచి తప్పుకోవాలని అరూరి రమేష్ డిమాండ్ చేశారు. శాంతి భద్రతలు కరువయ్యాయి. ఎక్కడ చుసిన దాడులు, దౌర్జన్యాలు. 10 ఏళ్లలో కెసిఆర్ హయాంలో ఆర్థికంగా అభివృద్ధి చెందితే రెండున్నర ఏళ్లలో క్రైమ్ లో అభివృద్ధి చెందింది. రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలు అయినా ఒక్క పెట్టుబడి రాలేదు కానీ రోజుకో అత్యాచారం, జరుగుతుంది. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని బాధితులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్లు వనం రెడ్డి, జక్కు రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుల్ల కుమార్, పట్టణ మాజీ అధ్యక్షులు మధు, కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్.టి.ఏ ను రద్దు చేయాలి
# నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**నీట్ పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ**

**కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి**

**ఎస్.ఎఫ్. ఐ డిమాండ్**

**మే 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నక్కలగుట్టలోని కేంద్ర ప్రభుత్వం కార్యాలయమైన బిఎస్ఎన్ఎల్ ఎదుట నీట్ పేపర్ లీక్ తో రద్దయిన సందర్భంగ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు స్టాలిన్ మాట్లాడుతూ మే 3 వ తేదీన జరిగిన నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ తో రద్దు చేస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ) ప్రకటించడం ఎన్ టి ఏ యొక్క అసమర్థత బట్టబయలు అయిందని, ఒకే దేశం ఒకే పరీక్ష ఓ విఫల ప్రయత్నమని, 22 లక్షల కు పైగా నీట్ పరీక్ష రాసిన అభ్యర్థుల జీవితాలు నీట్ రద్దుతో అంధకారంలోకి వెళ్లాయని దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని అలాగే సెంట్రలైజ్డ్ పరీక్షల విధానం మరియు ఎన్.టి.ఎ ను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వాలే మెడికల్ ఎంట్రెన్స్ టెస్టును నిర్వహించుకునే విధంగా చేయాలని, అలాగే ఉండే ప్రభుత్వ నీట్ అభ్యర్థుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయకుండా పరీక్షకు అనుమతించాలని డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఫీజులు కట్టి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని వారికి రెండు సంవత్సరాల పాటు ఉచిత శిక్షణ ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు సాయికుమార్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ అలాగే బాధ్యులు నాగరాజ్ కుమార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కాకతీయ కళల జాతర

**హన్మకొండ బ్యూరో. మే 13. ప్రభాత వార్త**



కాకతీయ కళల జాతర కార్యక్రమం బుధవారం రోజున సాయంత్రం 6 గంటలకు ఘనంగా హన్మకొండ జిల్లా కేంద్రం లోని కాళోజీ కళా క్షేత్రం లో ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి చలనచిత్ర పరిశ్రమ పాటల రచయిత కాసర్ల శ్యామ్, ప్రొఫెసర్ పాండురంగారావు ,వ్యాపారవేత్త గట్టు మహేష్ బాబు వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ సత్యపాల్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజ్ మాజీ కార్పొరేటర్ కోమల కిషన్ కార్యక్రమ నిర్వాహకులు ఆకుల నాగేశ్వర్ మరియు గోకారపు శ్యాం కుమార్ తదితరుల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 25 మంది కళాకారులు పాల్గొనీ వారీ కళా ప్రదర్శన చేసారు. ముందుగా హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన చిన్నారులు కూచిపూడి నృత్యం చేసి అందరినీ ఆకట్టుకుని నృత్య ప్రదర్శన చేసారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కళలకు పుట్టినిల్లు అని అన్నారు. ఎందరో కళా కారులకు వరంగల్ పెద్ద పీట వేసింది అన్నారు. నేడు జరుగుతున్న కళా జాతర తిరిగి కళా కారుల్లో మరింత ఉత్సాహం నిండుతుంది అన్నారు.

# ఆధునిక వ్యవసాయం వైపు

## లాభసాటి వ్యవసాయం కోసం
## మన అగ్రిటెక్ కృషి
## ఆధునిక పనిముట్లు నేరుగా
## రైతులకు చేరవేత
## పాశికంటి రమేష్
## నేతృత్వంలో విస్తృత సేవలు

**వరంగల్ సిటి మే13 ప్రభాతవార్త**



రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు లాభాలు రాక నష్టాలతోనే వ్యవసాయం నెట్టుకొస్తున్న పరిస్థితులు కొన్ని ఏండ్ల తరబడి వ్యవసాయం లో కనిపిస్తున్నాయి.వ్యవసాయం లో ఎన్ని అడ్డంకులు ఎదురైనా రైతు మాత్రం భూమి ని నమ్ముకొని జీవిస్తున్నాడు.ఎదో ఒక రోజు అధిక పంటలు పండవ,లాభాలు రావా అని ఆశాతో సరిపెట్టుకుంటున్నాడు రైతు.దినదినం లాభాలు రాక నష్టాలను చవి చూస్తున్న రైతు అప్పులు చేసి కుటుంబాల కోసం జీవితాలను త్యజించాల్సిన పరిస్థితులు కనిపించాయి. అలాంటి తరుణంలో ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసి వ్యవసాయం లో ఖర్చులు తగ్గించేందుకు రైతుల ఆలోచన లను మళ్ళించేందుకు ప్రభుత్వాలు,స్వచ్ఛంద సంస్థలు విశేష కృషి చేస్తున్నాయి.అలాంటి ఆధునిక వ్యవసాయం వైపు రైతులను ప్రేరేపిస్తూ,మన అగ్రిటెక్ ద్వారా పాషికంటి రమేష్ నేతృత్వం లో లాభసాటి వ్యవసాయాన్ని అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాడు. విత్తనాలు విత్తే దగ్గర నుంచి పంట చేతికి వచ్చే దాకా కూలీల కొరత,అధిక ఖర్చు తగ్గించుకోవడం, సమయం వృధా కాకుండా ఆధునిక పనిముట్ల ను రైతులకు అందుబాటులోకి తెచ్చి మన అగ్రిటెక్ ద్వారా రైతులకు చేరవేస్తున్నాడు.ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు దళారి వ్యవస్థ లేకుండా ఆధునిక పరికరాలను రైతులకు అందించడంలో విశేష కృషి చేస్తున్నారు.

**మన అగ్రిటెక్ సేవలు**

ఆధునిక వ్యవసాయం వైపు రైతులను మళ్ళించి, ఖర్చులు తగ్గించి లాభాదాయకమైన వ్యవసాయం చేయడం కోసం లండన్ జీవితాన్ని వదిలేసి వ్యవసాయ రంగం లో మన అగ్రిటెక్ ద్వారా నూతన వ్యవసాయ ఒరవడిని సృష్టిస్తున్నాడు.2018 లో మన అగ్రిటెక్ సంస్థ ను ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో స్థాపించారు. ఆధునిక వ్యవసాయ పరికరాలను ఒకే చోట చేర్చి రైతులకు అందుబాటులోకి తెచ్చి మరింత చేరువయ్యారు పాషికంటి రమేష్. పనిముట్ల పై అవగాహన కార్యక్రమాలు,సదస్సు లు ఏర్పాటు చేసి వ్యవసాయం లో వాటి ఉపయోగం,వాటి పని తనం వివరిస్తూ రైతులతో మమేకం అయ్యారు.అంతేకాకుండా ఎంతో మంది నిరుద్యోగుల కు ఉపాధి కల్పించారు. రైతులకు ఆధునిక వ్యవసాయం పట్ల రైతులకు మక్కువను పెంచడానికి నిరంతరం ముఖాముఖి గా అవగాహన కల్పించేవారు. మేళా లు,అవగాహన కార్యక్రమాల తో ఆధునిక పరికరాల పని తీరు పై వివరించేవారు.నేడు మన అగ్రిటెక్ లో వందల కంపెనీల ప్రొడక్ట్స్,365 రోజులపాటు నిరంతరాయంగా రైతులకు అందుబాటులో ఉంచే ఏకైక సంస్థ గా మన అగ్రిటెక్ ను నిలిపారు.




# నల్లబెల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వర్ధన్నపేట/మే 13 ప్రభాత వార్త**



మండలంలోని నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు నడుం బిగించారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో నల్లబెల్లి గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బిర్రు మోనిక రాజు ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను మర్యాపూర్వకంగా గ్రామానికి ఇటీవల విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడంతో పాటు, నీటిపారుదల శాఖ ద్వారా నల్లబెల్లి చెరువు కట్ట మరమ్మత్తుల కోసం రూ. 35 లక్షలు మంజూరు చేయించినందుకు గ్రామస్తుల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో పెండింగ్‌లో ఉన్న కాటమయ్య గుడి ఆవరణలో సి.సి. రోడ్డు పనులు , ఎస్సీ స్మశాన వాటికకు సింగిల్ ఫేజ్ కరెంట్ లైన్ ఏర్పాటు , నల్లబెల్లి క్రాస్ రోడ్డు నుండి కోట వీరస్వామి మిల్లు వరకు నూతన విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు రజక సంఘం కమ్యూనిటీ హాల్‌కు వెంటనే మరమ్మత్తులు , గ్రామ ఆడపడుచులు బతుకమ్మ ఆడుకోవడానికి ప్రత్యేక స్థలం కేటాయించాలని, అలాగే రైతులు పండించిన ధాన్యం ఆరబోసుకోవడానికి (డ్రైయింగ్ ప్లాట్‌ఫామ్) స్థలం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందిస్తూ ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, 12వ వార్డు సభ్యుడు ఆరెల్లి నాగరాజు, సొసైటీ డైరెక్టర్ తాటికాయల ఎల్లయ్య, సీనియర్ నాయకులు గిరగాని యాదగిరి, బిర్రు గోపాల్, జన్నపురెడ్డి సంపత్ రెడ్డి, దుగ్యాల దేవేందర్రావు, బిర్రు చంద్రయ్య, ముత్యం యాకాంబరం కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి మోసాలపై వినూత్న నిరసన

## నీట్ రద్దు తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం
## బాలికలకు రక్షణ లేదు
## బేటి బచావో ఏమైనట్టు శ్రీరాముడి సాక్షిగా ప్రశ్నించిన
## మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ సిటి మే13 ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాలపై వినూత్న రీతిలో బిఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు.నీట్ పరిక్ష రద్దు పై బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో బుదవారం నిరసన తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని మాట్లాడారు.నీట్ పరిక్ష రద్దు తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.బేటీ బచావో బేటీ పడావో అని గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మీరు బాలికలపై చేస్తున్నది ఏమిటి అని శ్రీరాముడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, శ్రీరాముని సాక్షి గా బిజెపి నాయకులను ప్రశ్నించారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం కూని చేయబడుతోందని అన్నారు.2014లో ఖిచాయ్ వాలాఖి అని ప్రజలు నమ్మి మోదీని గెలిపిస్తే మహిళలకు భద్రత కరువైందని దుయ్యబట్టారు.బేటీ బచావోఖి నినాదం ఎక్కడ ఉందని,బాలికలకు రక్షణ లేదని చెప్పడానికి బండి సంజయ్ కుమారుడి వ్యవహారమే పెద్ద ఉదాహరణ అని వెల్లడించారు.పైగా బెదిరింపులకు పాల్పతు, బాధితులపైనే ఉల్టా కేసులు పెడుతున్న ప్రధాని పక్కన పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు.గతంలో బండి సంజయ్ వరంగల్ కు వచ్చి బురద చల్లి పోయాడని, ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని అన్నారు.స్థానిక బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? బీసీల పట్ల వారి చిన్నచూపు ఇదేనా అని ఎద్దేవా చేశారు.బిజెపి ప్రభుత్వం విద్యార్థుల పైన చేసిన మోసం,దక్షి ణాది రాష్ట్రాల చిన్న చూపు పై పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు,ఇన్చార్జీలు, నియోజకవర్గ యువజన నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు




# బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

## మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్

**వర్ధన్నపేట/మే 13 ప్రభాత వార్త**



పోక్సో కేసులో నిందితుడైన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేటలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, చట్టం అందరికీ సమానంగా ఉండాలని , సామాన్యులకు ఒక చట్టం, ప్రముఖులకు మరో చట్టమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం వల్లే అరెస్ట్ జరగడం లేదని , బండి సంజయ్ తన కుమారుడిని పోలీసులకు అప్పగించి విచారణకు సహకరించాలని, లేనిపక్షంలో మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో అభివృద్ధి జరిగిన రాష్ట్రం, ఇప్పుడు నేరాల్లో అభివృద్ధి చెందుతోందని.. రోజుకో అత్యాచారం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీజీ సిపిజెట్ -2026 షెడ్యూల్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :**




కామన్ పీజీఎంట్రన్స్ టెస్టును తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాపరెడ్డి సిపిజెట్-2026 కన్వీనర్ కాకతీయ యూనివర్సిటీ కామర్స్ ఆచార్యులు ఆచార్య కట్ల రాజేందర్ షెడ్యూల్‌ను బుధవారం విడుదల చేశారు. సిపిజెట్ నోటిఫికేషన్ మే 15న విడుదల చేస్తామని, మే 15 నుంచి జూన్ 10 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని, జూలై మొదటి వారంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా పరీక్ష నిర్వహించవచ్చునని కన్వీనర్ ఆచార్య కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

**వర్ధన్నపేట/మే 13 ప్రభాత వార్త**

ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవరోజు విద్యా వారోత్సవాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోషయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లంద సర్పంచి భేతి సాంబయ్య, అంబేద్కర్ నగర్ సర్పంచ్ చిట్టూరి రాజు, దమ్మన్నపేట సర్పంచి అంజయ్యలను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థను గ్రామీణ ప్రాంతాలతో అనుసంధానం చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లోని సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కల్పిస్తామని సర్పంచులు హామీ ఇచ్చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం. శ్రీనివాస్, బుక్య ఉమేష్, రాజేష్, ఎస్. నాగరాజులతో పాటు పలువురు అధ్యాపకులను సన్మానించారు. కోఆర్డినేటర్ డా. రజిత ,అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు తనిఖీచేసిన కలెక్టర్





**- ధాన్యం దిగుమతి - రవాణా వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని కుందారం, దేవరుప్పుల మండలంలోని కోలుకొండ, పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను, అయ్యంగారిపల్లి, గూడూరు, ఘనపూర్ (స్టేషన్) మండలంలోని శివునిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ధాన్యంకొనుగోళ్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి, కొనుగోళ్లకు సంబంధించిన రిజిస్టర్లను, ఇప్పటివరకు కేంద్రాలకు వచ్చిన ధాన్యం, అందులో ఎంత కొనుగోలు చేశారు.. ఎంత మిల్లులకు తరలించారని లారీల గురించి కలెక్టర్ కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలుచేసి అన్‌లోడింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, కొనుగోలు అనంతరం వెంటనే రశీదులు అందజేయాలని తెలిపారు. కేంద్రాల్లో తేమశాతం, నాణ్యత ప్రమాణాలను సక్రమంగా పరిశీలిస్తూ రైతులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. అదే విధంగా ధాన్యంనిల్వ, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి ఎక్కడా నిల్వలు పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులు, కేంద్రం నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే ఏపీఎంలు, సీసీలు, కేంద్ర నిర్వాహకులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసి కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి నిర్లక్ష్యం, ఆలస్యం చోటు చేసుకున్నా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యతపేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా నిలుస్తోందని, ప్రతి గింజను కొనుగోలు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# కలెక్టర్ బాధితుల రక్షణ కమిటీ ఏర్పాటు..

**- కమిటీ కన్వీనర్‌గా సాధిక్‌అలీ**

జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :

కలెక్టర్ వైఖరికి నిరసనగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మంగళవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి కొనసాగింపుగా తదుపరి కార్యచరణను చేపట్టేందుకు గాను బుధవారం కలెక్టర్ బాధితుల రక్షణ కమిటి పేరిట ఒక కమిటిని ఏర్పాటు చేస్తున్నట్లు రక్షణ కమిటీ సభ్యులు బూడిద గోపి ఒక ప్రకటనలో తెలిపారు. రౌండ్‌టేబుల్‌లో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆమోదంతో ఏకగ్రీవంగా కమిటికి కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది సాధిక్ అలీని, కో కన్వీనర్లుగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, టిఆర్ఎస్ (కవిత)పార్టీ జిల్లా నాయకులు అనంతుల ఆంజనేయులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ (తీన్మార్ మల్లన్న) కట్ల సదానందం, జెఎంఐ రాష్ట్ర కన్వీనర్ కన్నారపు పరుశరాములు, అడ్వకేట్ జనగామ రాగల్ల శ్రీహరి, జనగామ జిల్లా జె.ఏ.సి.కన్వీనర్ మంగళంపల్లి రాజు, తెలంగాణ అంబేద్కర్ యువజనసంఘం రాష్ట్ర కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు పాలమాకుల జితేందర్, కరెన్సీ నోటుపై అంబేద్కర్ ప్రతిమ ముద్ర జాతీయకమిటీ సలహాదారు మల్లిగారిరాజు, సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, తెలంగాణ జనసమితి జనగామ జిల్లాఅధ్యక్షులు (న్యాయవాది) చల్ల అశోక్‌వర్ధన్‌రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్లశేఖర్, మూడవ వార్డుకౌన్సిలర్( సిపిఎం) కమిటీ సభ్యులు బూడిది జ్యోతి, టిఆర్ఎస్ (కవిత) గడ్డంవెంకన్న, ట్రాక్టర్ ఓనర్స్ డ్రైవర్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు ఆకుల లక్ష్మయ్య, బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు గడ్డంమల్లయ్య, న్యాయవాది బానోతు ధర్మభిక్షంనాయక్, అవాజ్ జిల్లా కార్యదర్శి యండి.అజహార్, కమిటీ సభ్యులుగా ప్రముఖవ్యాపారి కత్తుల రాజిరెడ్డి, బిల్డింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ కార్యదర్శి తోటసత్యం, మాజీ కౌన్సిలర్ సిపిఎం ఎండి.దస్తగిర్, (అడ్వకేట్) తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి ఎనగందుల ఉమాపతి, ఆటోట్రాలీ



యూనియన్ నాయకులు గొంగల్ల రామకృష్ణ, భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బూడిది గోపి, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పల్లెర్ల లలిత, టిఆర్ఎస్ (కవిత)పొన్నం యాకయ్య, టిఆర్ఎస్ (కవిత)మూల ప్రభాకర్, బిల్డింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ పట్టణ నాయకులు బర్ల శ్రీశైలం లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# ప్రారంభమైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 714మందికిగాను 29మంది పరీక్షకు గైర్హాజరు కాగా 685మంది విద్యార్థులు (98.94శాతం) హాజరయ్యారని తెలిపారు. ఒకేషనల్ 162మందికి గాను 23మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 139మంది విద్యార్థులు (90.05శాతం) హాజరయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5.30గంటల వరకు ద్వితీయ సంవత్సరానికి జరిగిన పరీక్షలకు గాను జనరల్ పరీక్షలకు 188మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా 184మంది విద్యార్థులు (97.87శాతం) హాజరయ్యారని, అలాగే ఒకేషనల్ పరీక్షలకు 20మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు(వందశాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి, డెక్ సభ్యులు, సభ్యులు సునంద, కృష్ణయ్య, ఫ్లయింగ్‌స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. బుధవారం మొదటిరోజు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో తెలియచేశారు.

## జనగామ వార్త



### మక్కల కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించరాదు

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నీబ్యాగుల నిల్వలు, హమాలీల అందుబాటు, గోదాముల సామర్థ్యం, రవాణాపరంగా తీసుకున్న చర్యల వివరాలను మార్క్‌ఫెడ్ డీఎంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలకు సరిపడా గన్నీబ్యాగులు చేరేలా చర్యలు తీసుకోవాలని, అవసరానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు. పంటఅధికంగా వచ్చే కేంద్రాలను నిరంతరం తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. వేసవి ఎండలతీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, షెడ్లు, తదితర మౌళికసదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు. రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, ఆత్మ డీపీడీ విజయశ్రీ, డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, ఏఎంపీఐ శ్వేత, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నీట్ ప్రశ్నాపత్రం లీక్.. కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు

**- బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్‌రెడ్డి**

జనగామ, మే 13 ప్రభాతవార్త :



నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దుచేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని బీఆర్ఎస్‌వీ జనగామ జిల్లా అధ్యక్షులు రావుల తిరుమల్‌రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. పగలు రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలాగాటమాడిందని, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్‌డీఏ ప్రభుత్వ వైఫల్యంవల్లే మరోసారి పేపర్ లీకైందన్నారు. ఏకంగా వందకుపైగా ప్రశ్నలు పరీక్షకు ముందురోజే లీక్ కావడం వ్యవస్థలో ఉన్న దారుణమైన లోపాలను బయటపెట్టిందని, దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23లక్షల మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిందన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. సాధ్యమైనంత త్వరగా తిరిగి పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలన్నారు.

### వేలం పాట వాయిదా..

బచ్చన్నపేట, మే 13 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొడ్వటూరు శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించాల్సిన వివిధ వేలంపాటలకు ఎవరూ పాల్గొనక పోవడంతో వాటిని వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ తెలిపారు. తదుపరి వేలంపాట నిర్వహణ తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు.




# మోడీ విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరం

**ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్**

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

దేశంలో పెరిగిపోతున్న దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక శక్తుల ఐక్యతే ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్, పోలిట్ బ్యూరో సభ్యులు కుల్దీప్ సింగ్ అన్నారు. బుదవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, ఎంసిపిఐ(యు)



వ్యవస్థాపకులు, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా నర్సంపేటలోని నెక్కొండ రోడ్డు సర్కిల్ నుంచి సిటిజన్ క్లబ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ ముందు కోలాటాలు డప్పు బృందం కళాకారుల ఆటపాటలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన



మద్ది కాయల అశోక్ ఓంకార్, కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ దేశంలో మోడీ అనుసరిస్తున్న విధానాలు ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నాయని ఈ క్రమంలో మత వైరుధ్యాలు నియంతృత్వాన్ని పెంచి పోషిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మత సామరస్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ఉద్యమిస్తే తప్ప ప్రత్యామ్నాయం లేదన్నారు. ఆ దిశలో వర్గ సామాజిక పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. అరుణోదయ విమలక్క, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపెల్లి శ్రీనివాసరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు గంగాధర్ లు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పీడిత ప్రజల పక్షాన పోరాడిన యోధుడని చట్టసభలకు వన్నె తెచ్చాడని రాజకీయ విలువలకు ఆదర్శాలకు త్యాగాలకు నిలువుటద్దంగా నిలిచాడని ఆయన కోరుకున్నట్లు లాల్ నీల్ ఐక్యతను పెంపొందించాలని ఆయన ఆశయ సాధనలో అంతరాలు లేని సమాజ స్థాపనకు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, కుంభం సుకన్య, గోనె కుమారస్వామి, వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, ఎన్ రెడ్డి హంసరెడ్డి, కన్నం వెంకన్న, మంద రవి, ఎస్.కె



నజీర్ తుకారాం నాయక్, గేయ రచయిత యోచన రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుద, కుసుంబా బాబురావు, నర్ర ప్రతాప్, కనకం సంధ్య, గుండెబోయిన చంద్రయ్య, మైదం శెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, కంచ వెంకన్న, మాలోతు జబ్బర్ నాయక్, కర్రోళ్ల శ్రీనివాస్, తాండ్ర కళావతి, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి, గడ్డం నాగార్జున, పల్లె మురళి, మాస్ సావిత్రి ,మహమ్మద్ రాజా సాహెబ్, మాలోతు సాగర్, కొత్తకొండ రాజమౌళి, మాలి బాబురావు, ముక్కేర రామస్వామి, కేశెట్టి సదానందం, సింగతి మల్లికార్జున్, జన్ను రమేష్, వందలాదిమంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# దళారీ వ్యవస్థను నిర్మూలించాలి



నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో దళారీ వ్యవస్థను నిర్మూళించాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో రైతుల సమస్యలపై లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుదవారం ఆర్డీవోని కలిసి వినతిపత్రాన్ని అందించారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో కాంటాలు జరిగిన ప్రతి బస్తాలను భద్రపరచాలి కొరత లేకుండా చూడాలి వేలిముద్రల కౌంటర్లను సంఖ్య పెంచాలి గన్ని బ్యాగులు రైతులకు ప్రభుత్వమే అందించాలి. వర్షాలను దృష్టిలో పెట్టుకొని మొక్కలు తడవకుండా పరదాలు అందించాలన్నారు. దళారుల వ్యవస్థను నిర్మూలించాలన్నారు. ప్రతి గింజ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరగాలి రైతుల నుండి అదనపు వసూలను నియంత్రించాలన్నారు. వరుస క్రమంలో కాంటాలు కొనుగోలు జరగాలి వేలు ముద్రకు సంబంధించిన ధ్రువీకరణ కౌంటర్లను పెంచాలి మార్కెట్ యార్డ్ లోనే రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. వర్షభావ సూచనలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే రైతుల సమస్యలను పరిష్కరించాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని అందే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమస్యలపై స్పందించి మూడు రోజులలో రైతుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధారావత్ సుభాష్ నాయక్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోడ బాబు నాయక్, గొర్ సిక్ వాడి నాయకులు సంతోష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు చందులాల్ రాములు, వెంకన్న, చంద్రశేఖర్, రమేష్, రాజు, తదితరులు మాతోపాటు రైతులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యం



నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త

ప్రతి పేదవాడి సొంత ఇంటి కలలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వం,కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అని ఆ పార్టీ నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన నాతి సువర్ణ రాజేందర్ దంపతులకు ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఇందిరమ్మ గృహం మంజూరి కాగా ఆ గృహాన్ని పూర్తిచేసుకుని బుధవారం గృహప్రవేశ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ గృహాన్ని ప్రారంభించడంతోపాటు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఎలాంటి రాజకీయాలకు తావిగకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి లక్ష్యమని వారు గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వము చేయని సాహసోపేత నిర్ణయంతో ప్రజా ప్రభుత్వం గృహ నిర్మాణ పథకం చేపట్టిందని దానికి నిదర్శనమే ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో అర్హులైన నిరుపేదలు గృహ నిర్మాణాలను చేపట్టి గృహప్రవేశం చేయడమే అన్నారు. గృహ నిర్మాణ పథకం నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరికి త్యాగరాజు మండల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండి అశోక్, త్రికోవేల మురళి,మాసంపల్లి ప్రభాకర్ , భూస కుమారస్వామి,గాజు బిక్షపతి,నంగునూరు మల్లాచారి, కే. బాబురావు,పొడేటి కిషోర్, పాండవుల శంకర్ లింగం , కన్నెబోయిన సురేష్,రాజు,విష్ణు, కిరణ్ , సిద్దు,యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ దండు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నెక్కొండ, మే 13, ప్రభాతవార్త

తొపనపల్లి గ్రామ వాస్తవ్యులు కాయి తోజు యుగంధర్ భాగ్యలక్ష్మిల కుమార్తె సుచిత్ర హరీష్ వివాహా వేడుకకు హాజరై నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశీర్వదించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,కారింగుల సురేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రవీందర్ రావు,మాతంగి రాజు,మాజీ సర్పంచ్ బల్ల వెంకన్న,పార్టీ అధ్యక్షులు కాడాబోయిన వెంకన్న,మట్టే వెంకన్న,పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన నాయకులు



చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో నూతన వదువరులని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుదవారం ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన కరెడ్ల కవిత రాజశేఖర్ దంపతుల కుమార్తె సింధు రాముల వివాహ వేడుక నర్సంపేట పట్టణంలోని జి ఆర్ గార్డెన్లో జరగగా ఈ వివాహ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి నూతన వదువరులని ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, అమీనాబాధ్ గ్రామ సర్పంచ్ దార రంజిత్, అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని రమేష్, బోనాగాల రమేష్, పడిదం శోభన్, ముత్యం రాజు,కరెడ్ల శివ వెంకటేష్, పాల్గొన్నారు.

## వేసవి శిక్షణతో విద్యార్థుల మేథోశక్తి పెంపొందుతుంది

దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త



వేసవి శిక్షణతో విద్యార్థుల మేథోశక్తి పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం టిఎంసి జడ్పిహెచ్ఎస్ దుగ్గొండి ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు శనివారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. అనంతరం 63మంది విద్యార్థులు వేసవి శిక్షణ పొందుతున్నారు. విద్యార్థులకు ఆంగ్లంలో వ్రాత పరీక్ష నిర్వహించారు. డ్రాయింగ్, కరాటే, యోగా, పలు ఆటలను నేర్పించారు. వేసవిలో విద్యార్థులు బయటికి వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న సమ్మర్ క్యాంపులతో విద్యార్థుల జ్ఞానాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ పీ.కుమారస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

చెన్నారావుపేట, 13, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పిట్టల విజయ ప్రథమ వర్ధంతి వేడుకల్లో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ పిట్టల కుమారస్వామి తల్లి విజయ ఏడాది క్రితం మృతిచెందగా ఆమె ప్రథమ వర్ధంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఇందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్లసాంబయ్య, నాయకులు గట్ల కృష్ణ, పాల్గొన్నారు.

## సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త

మండల రైతులు సొసైటీ గోదాములను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట,ముక్దుంపురం, ముదిగొండ పరిధిలో 50000 బస్తాల సామర్థం గల గోదాములను రైతుల ప్రయోజనార్థం ప్రారంభించారు. మార్క్ ఫెడ్ డిఎంతో మాట్లాడి రైతుల ఇబ్బందులను తొలగించేందుకు గోదాములను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ గోదాంలో రైతులు తమ మక్కజొన్నలను వేసుకోవాలని సూచించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేట మక్క లకొనుగోలు కేంద్రంలో కాంటాలైన మక్కలను గోదాంలో భద్ర పరచనున్నట్లు తెలిపారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా తమ మక్క జొన్నలు తడవకుండా ఉండడం కోసం ఈ గోదాములను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతిడి వీరారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి,ఇన్చార్జి సుమన్ రావు,సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిధులు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు

**పెద్దంపల్లి భవన నిర్మాణానికి నిధులు కేటాయించింది బిఆర్ఎస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ మండల నాయకులు పసుల రత్నాకర్**

**భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాలకవర్గానికి అవమానం**

**పెద్దంపల్లి ఉపసర్పంచ్ సకినాల రవీందర్**

రేగొండ మే 13 ప్రభాతవార్త : పెద్దంపల్లి గ్రామపంచాయతీకి 20 లక్షల నిధులు ఇచ్చామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చెప్పుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ మండల నాయకులు పసుల రత్నాకర్ అన్నారు. బుధవారం పెద్దపల్లి గ్రామంలో



బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు పసుల రత్నాకర్ మాట్లాడుతూ మా భార్య పసుల ప్రియాంక ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పెద్దంపల్లి గ్రామానికి కోటి రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. వాటితో గ్రామపంచాయతీ భవన నిర్మాణం, స్మశాన వాటిక, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్డు, పాఠశాల భవన నిర్మాణ పనులను చేశామని తెలిపారు. మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మేము నిర్మించిన భవనాన్ని శంకుస్థాపన చేసి మేము 20 లక్షల రూపాయలు కేటాయించామని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గెలిచిన ఈ మూడు సంవత్సరాల కాలంలో పెద్దంపల్లి గ్రామానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. ఇప్పటికైనా పెద్దంపల్లి గ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అనంతరం పెద్దంపల్లి గ్రామ ఉపసర్పంచ్ సకినాల రవీందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో నాతోపాటు వార్డు మెంబర్లకు, గ్రామస్తులకు అవమానం జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యే గాని, సర్పంచ్ కానీ కనీసం గ్రామ పెద్దలను, వార్డు మెంబర్లను గుర్తు చేసి టెంకాయ కొట్టించలేదని అన్నారు. ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచారని అన్నారు. రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేను మా గ్రామ మహిళలు అడిగితే అవహేళనగా మాట్లాడారని అన్నారు. ఇప్పటికైనా మా గ్రామానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంబటి కార్తీక్, మడికొండ భార్గవి, నాయకులు వజ్జీర్ నివాస్, వజీరు భోగి, బోదాసు రాజు, బోదాసు మల్లేష్, శీలమంతుల నరసింహమూర్తి, పూర్ణ చందు, పసుల రాజు, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**

గణపురం, మే 13, ప్రభాత వార్త



కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు, బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో ఆయన పర్యటించారు. ఇటీవల వడదెబ్బతో మృతి చెందిన తిప్పని సారయ్య కుటుంబాన్ని మధుసూదనాచారి పరామర్శించారు. తొలుత సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సారయ్య మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం, ఇటీవల ప్రమాదానికి గురై గాయపడిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొనిరెడ్డి వెంకటరమణారెడ్డిని పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. బిఆర్ఎస్ నాయకులు బైరగాని కుమారస్వామి, డాక్టర్ జన్నయ్య, రత్నం రవి, తంగెళ్లపెల్లి వెంకట్, వార్డు సభ్యుడు పబ్బ రవి, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఉద్యోగులపై చర్యలు

మొగుళ్లపల్లి, మే13, ప్రభాత వార్త: పీఎసీఎస్ సీఈవో అప్పం సాగర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ మంగళవారం మొగుళ్లపల్లి పిఎసిఎస్ చెందిన మొట్లపల్లి వరి సేకరణ కేంద్రం(పిసీసీ)లో తనిఖీ చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడంతో పాటు, వరి ధాన్యం తూకం వేయకుండా సంబంధిత రైతులకు ధాన్యం కొనుగోలు రసీదులు జారీచేయకుండా ధాన్యం మిల్లులకు తరలించినట్లు తనిఖీలో నిర్ధారించబడింది. అంతేకాకుండా ఇతర అవకతవకలకు పాల్పడినట్లు వెలుగు చూశాయి. దీంతో మొట్లపల్లి పీసీసీ ఇంచార్జి ప్రశాంత్ ను విధుల నుంచి తొలగిస్తూ, సీఈవో సాగర్ పై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. కాగా మొగుళ్లపల్లి పిఎసిఎస్ లో పనిచేస్తున్న ఎం. రమేష్ ను ఇంచార్జ్ సీఈవోగా నియమిస్తూ, అలాగే మొట్లపల్లి పీసీసీ సెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సత్వరమే మరొకరిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగినా రైతులను ఇబ్బందులకు గురిచేసినా చర్యలు తప్పవన్నారు..

## బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలి

**బాధిత బాలికకు న్యాయం చేయాలి**

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి**

పరకాల మే 13 (ప్రభాతవార్త )

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డిఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ పై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. కేసు దర్యాప్తులో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. చట్టం అధికార పార్టీకోలా, సామాన్య ప్రజలకోలా వేర్వేరుగా అమలవుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపించారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన బిఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేసే పోలీసులు, ఈ ఘటనలో మాత్రం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. మహిళల రక్షణ, బాలికల భద్రత గురించి పెద్ద ఎత్తున మాట్లాడే నాయకుల కుటుంబ సభ్యులే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం దురదృష్టకరమన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, సామాన్యుడైనా కేంద్ర మంత్రి పుత్రుడైనా ఒకే విధమైన న్యాయం జరగాలని స్పష్టం చేశారు. కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని కాపాడే దుకు రాజకీయ ప్రభావం ఉపయోగించకూడదని హెచ్చరి ంచారు. బండి సంజయ్ కుమార్ తన కుమారుడిని రక్షి ంచేందుకు అధికార ప్రభావాన్ని వినియోగిస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కుమ్మక్కై కేసు దర్యాప్తును బలహీనపరిచే ప్రయత్నంజరుగుతోందని ఆరోపించారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు..!

బయ్యారం,ప్రభాతవార్త,మే 13.



పోలీసులు పదే పదే ద్విచక్ర వాహన ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని చెబుతున్న వాహనదారులు పట్టించుకోవడం లేదు. మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్లే హైవే రోడ్డుపై బుధవారం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకునేవాడు.కేవలం హెల్మెట్ లేకపోవడం వల్లే సదరు వ్యక్తి తలకి బలమైన గాయం అయి మృతి చెందాడు.జిల్లాలో ఎస్పీ డా.శబరిష్ ఆధ్వర్యంలో అనేక అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్న వాహనదారుల నిరక్ష్యం వల్ల ద్విచక్ర వాహన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.ఈ ప్రమాదాల్లో 45 శాతం పైగా మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే సంభవిస్తున్నాయని పోలీస్ శాఖ వారు చెబుతున్నారు.హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి 70 శాతం మంది తప్పించుకోవచ్చని పోలీసులు తెలుపుతున్నారు.ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం మరణాలు తలకు దెబ్బ తగలడం వల్లే జరుగుతున్నాయి.రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుడు తప్పకుండ హెల్మెట్ ధరించాలని పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడికి సహాయం

భీమదేవరపల్లి: మే 13 (ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన అబిలాష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో అతని మెదడులో రక్త గడ్డ కట్టడంతో పాటు పక్కటెముకలు, నడుము విరగడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.అబిలాష్ కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని తెలుసుకున్న శ్రీ సరస్వతి శిశుమందిర్ 20042005 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.32,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పూర్వ విద్యార్థుల సేవా భావాన్ని అభినందించారు. కష్టకాలంలో తోటి వ్యక్తికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## శ్రీ ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్

కాజీపేట్ మండల్ మే13(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామంలో అత్యంత వైభవంగా కడిపికొండ సనాతన సేన వారు నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీశాసనసభ్యులు అరూరి.రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడిపికొండ గ్రామ ప్రజలందరూ సమన్వయంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంచుతాయని, దేశ చరిత్రలో అజరామరుడైన



మరాఠా యోధుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తి, ధైర్యం, నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు, స్వరాజ్య స్థాపన లక్ష్యంగా వారు చేసిన పోరాటం భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని తెలిపారు, యువత శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని వారు కోరారు, భవిష్యత్తులో ప్రజల అభివృద్ధి, వారి భావాలను కాపాడటంలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వెన్నం శ్రీకాంత్‌రెడ్డి

**-రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ఆధ్వర్యంలో బాధ్యతల స్వీకరణ**

మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వెన్నం శ్రీకాంత్‌రెడ్డి ఎన్నిక కాగా బుధవారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పార్టీ కోసం ఆహోర్నిశలు శ్రమించారని గ్రామస్థాయి నుండి పనిచేసి కార్యకర్తలను సమన్వయం చేశారని, పార్టీ విజయానికి విశేష కృషి చేశారన్నారు. ప్రజలకు విద్యా, విజ్ఞాన సేవలు అందించే గ్రంథాలయ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకాంత్‌రెడ్డి



కృషిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం వెన్నం శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో గ్రంథాలయ అభివృద్ధికి, యువతలో పఠనాసక్తి పెంపొందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ఉమామురళీనాయక్, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ఝాన్సీ, రాష్ట్ర టూరిజం కార్పోరేషన్



చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జ్యోతి, భరత్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, అజయ్ సారథి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు రాధా, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, వైస్ చైర్మన్ మదన్‌లోయ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ అధికారి శ్రీలత, సురేష్, బాలుచౌహాన్, వార్డు కౌన్సిలర్ అరుణ, కౌన్సిలర్‌లు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నపత్రాల లీకేజి కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

బయ్యారం,మే13,ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా దాదాపు 22లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నపత్రాల లీకేజీ అత్యంత ఆందళనకరమని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి భవిష్యత్తుపై ఆశలు పెట్టుకొని నీట్ పరీక్ష రాశారని అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటుచేసుకోవడం విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని పెర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉండడం దుదృష్టకరం అన్నారు. ప్రశ్నపత్రాల లీకేజి ఆరోపణలు దేశ విద్యావ్యవస్థను దిగజార్చాయని ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్రప్రభుత్వమే వహించాలన్నారు. నీట్‌ప్రశ్నపత్రాల లీకేజికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షలు వ్రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని సుధాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## సీపిఎం పార్టీ, ప్రజా సంఘాల సభ్యత్వానికి హరి రాజీనామా

గార్ల,మే13,ప్రభాతవార్త:



సీపీఎం పార్టీ ప్రజా సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు భూక్య హరి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2016డిసెంబర్ నుండి గార్లలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించానని సిపిఎం పార్టీతో ఉన్న అభిమానంతో పార్టీలో చేరానన్నారు. కానీ సీపీఎం పార్టీ సిద్ధాంతం, పాలసీ, నిర్మాణ విధానాలు ఆచరించకుండా కొంతమంది నాయకులు వ్యక్తిగత నిర్ణయాలతో ముందుకు వెళ్తున్నారని, ఒక్క వ్యక్తి నిర్ణయాన్ని పార్టీ నిర్ణయంగా భావించడం సరైంది కాదని ఈ విషయాన్ని జిల్లా పార్టీకి తెలిపినా ఉదాసీనత వైఖరి అవలంబించడంతో మనస్థాపానికి గురై సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌కు లేఖ రాసినట్లు పెర్కొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలి

**-రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డికి వినతి**

మహబూబాబాద్ టౌన్,మే13,ప్రభాతవార్త:



దీర్ఘకాలంగా మున్సిపాలిటిలో పనిచేస్తున్న మున్సిపల్ మాతృశాఖ ఉద్యోగులకు వారి అర్హతలను బట్టి ప్రమోషన్లు కల్పించాలని తెలంగాణ మున్సిపల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్ కోరారు. బుధవారం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి సంబందిత వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలన్నారు. మున్సిపల్ శాఖలో పదోన్నతుల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, వీర్‌వోలను పురపాలక శాఖలో సర్దుబాటు చేసిన నాటి నుండి వారి సీనియారిటి పరిగణలోకి తీసుకొని పదోన్నతులు ఇచ్చిన వీఆర్‌ఓలను తిరిగి జూనియర్ అసిస్టెంట్‌లుగా నియమించి అన్యాయం జరిగిన మున్సిపల్ శాఖ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. అదేవిధంగా శాఖలో పనిచేస్తున్న ఎన్ఎంఆర్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేసి 010 పద్ధతి ద్వారా వేతనాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లింగాల కుమార్, నాయకులు చింతల శ్రీనివాస్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## తోట బిక్షం ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్ రూరల్,మే13,ప్రభాతవార్త:




సిపిఎం పార్టీ దివంగత నాయకులు తోట బిక్షం ఆశయాలను కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం తోట బిక్షం ఐదవ వర్ధంతి సందర్భంగా జెండాను ఎగురవేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసిన ఘనుడు తోట బిక్షం అని, ఆయన చివరి శ్వాస వరకు ప్రజల కోసమే జీవించారని అలాంటి వ్యక్తి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రాజన్న, ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాంనాయక్, కుమ్మరికుంట్ల నాగన్న, రావుల రాజు, బానోత్ బాబు, యాకన్న, మహేందర్, మల్లయ్య, దేవెందర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబాబాద్ వార్త**
మహబూబాబాద్, తొర్రూరు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

బయ్యారం,మే13,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన ముదిరెడ్డి ఉపేందర్ రెడ్డి మేనకోడలు గడ్డం రవీందర్‌రెడ్డి-కవితల కుమార్తె కీర్తిరెడ్డి-రామసహాయం వినయ్ రెడ్డిల వివాహం బుధవారం గంధంపల్లి గ్రామపంచాయతీలోని వెనిగల్ల జగ్గయ్య ప్రజా కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండలపార్టీ అధ్యక్షుడు రేలా ఆగిరెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు కిషన్‌నాయక్, మాజీ జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, భద్రయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నం శ్రీకాంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్

గార్ల,మే13,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన వెన్నం శ్రీకాంత్ రెడ్డిని గార్ల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చిన్నబంజర సర్పంచ్ మోతిలాల్, భూక్య నాగేశ్వరరావు, శంషాద్ బేగం, తాళ్లపల్లి కృష్ణగౌడ్, పల్లా నర్సయ్య, యాకుబ్‌పాషా, బాబులాల్, సురేష్, కుమార్‌గౌడ్, సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలసిన చైర్మన్ వడ్లమూడి

గార్ల,మే13,ప్రభాతవార్త:

రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం మహబూబాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లముడి దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భూక్య నాగేశ్వరరావు, శంషాద్‌బేగం, కృష్ణగౌడ్, మోతిలాల్, పల్లా నర్సయ్య, యాకుబ్‌పాషా, సురేష్, కుమార్‌గౌడ్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇనుగుర్తి రెడ్డి సేవా సంఘం ఆవిర్భావం

### సేవా దృక్పథమే లక్ష్యంగా నూతన కమిటీ ఎన్నిక

ఇనుగుర్తి, మే 13, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలంలో కులస్తుల ఐక్యతను చాటుతూ, సమాజ అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం వహించాలన్న సదుద్దేశంతో నూతన రెడ్డి సేవా సంఘం ఘనంగా ఆవిర్భవించింది. బుధవారం మండల కేంద్రమైన ఇనుగుర్తిలో చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాలకు చెందిన సుమారు 198 మంది రెడ్డి సామాజిక వర్గ ప్రముఖులు, యువకులు, విద్యావంతులు ఒకే వేదికపై ఆత్మీయంగా సమావేశమై ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేద విద్యార్థులకు విద్యాదానం చేయడం, నిరుద్యోగ యువతకు సరైన మార్గనిర్దేశం చేయడం, ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలవడం వంటి విస్తృత సామాజిక లక్ష్యాలతో ఈ నూతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు వక్తలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాబోయే రెండేళ్ల కాలానికి గాను నూతన మండల కమిటీని అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకునేందుకు ఎన్నికల అధికారులుగా గంజి వీరేందర్ రెడ్డి, పర్నె కేశవరెడ్డి, బొబ్బిలి మల్లారెడ్డిలు వ్యవహరించి బాధ్యతాయుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. అందరి ఆమోదంతో సంఘం నూతన మండల అధ్యక్షుడిగా బొబ్బిలి మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా పర్నె కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జొన్నలగడ్డ అశోక్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బొబ్బిలి రంజిత్ రెడ్డి, మరియు కోశాధికారిగా అనుమాండ్ల యాకుబ్ రెడ్డి తమ బాధ్యతలను స్వీకరించారు. వీరికి ప్రతి అడుగులో సరైన దిశానిర్దేశం చేసేందుకు సీనియర్ నాయకులు పర్నె ప్రభాకర్ రెడ్డి, అనుమాండ్ల కృష్ణా రెడ్డి, వైదుగుల కుమార్ రెడ్డిలను సలహాదారులుగా నియమించారు. సంఘం భవిష్యత్తు ఆర్థిక వ్యవహారాలను పూర్తిగా పారదర్శకంగా ఉంచేందుకు ఆడిట్ కమిటీ సభ్యులుగా గాయపు జయపాల్ రెడ్డి, కుంభం మహేందర్ రెడ్డిలకు కీలక బాధ్యతలు అప్పగించారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన రెడ్డి సామాజికవర్గ పెద్దలు, కులస్తులు నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి సమష్టి కృషితో సంఘాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, సామాజిక సేవలో ముందుంటామని ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు.



## పాఠశాల అభివృద్ధిలో సర్పంచ్ ది కీలకపాత్ర

నెల్లికుదురు మే 13 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాల బలోపేతంలో సర్పంచ్ పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి ఏ రామదాస్ అన్నారు. ప్రత్యేక విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల సర్పంచులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి తెలంగాణ గేయాన్ని ఆలపించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ ల పంపిణీ, మధ్యాహ్న భోజనం, రాగి జావా, అల్పాహారం ఉచిత రవాణా బత్యం తదితర సౌకర్యాలు ఎన్నింటినో కల్పిస్తుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు వార్డు సభ్యులు తదితర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంపొందించాలని కోరారు. సర్పంచులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల పైన ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. పాఠశాల పనితీరుపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు అనంతరం రిసోర్స్ పర్సన్స్ మహేష్ చంద్రశేఖర్ లు సర్పంచ్ లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మాదరి ప్రశాంత్ , బండి శ్రీనివాస్, గుగులోతు అశోక్, కొండా జనార్దన్ రెడ్డి, బొల్లి కొండ చైతన్య, వడ్లకొండ రాధ, యాసం సంధ్య, ఇట్టే లీల, ప్రధానోపాధ్యాయులు స్వప్న, జీవన్ కుమార్, జే శ్రీనివాస్, హెచ్ నరేందర్ కుమార్ , మండల ఎంఐఎస్ కోఆర్డినేటర్ మస్కపురి సుధాకర్ సి ఓ హెచ్ ఉపేందర్ సిఆర్పిలు అశోద భాస్కరరావు,బొడ్డు వీరస్వామి, బైరు కవిత, జంపాల కవిత, మెసెంజర్ రత్నపురపు యాకయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం

### విద్యాభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర

### ఇనుగుర్తిలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సు

### దిశా నిర్దేశం చేసిన తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో

ఇనుగుర్తి, మే 13, ప్రభాతవార్త:

గ్రామీణ విద్యా వ్యవస్థకు పట్టుగొమ్మలైన ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, సర్కారు బడుల మనుగడకు గ్రామ ప్రథమ పౌరులైన సర్పం చులు అంకితభావంతో కృషి చేయాలని తహశీల్దార్ సుంకరి శ్రీనివాసులు, ఎంపీడీవో బండారు పార్థసారథి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన విద్యా వారోత్సవాలలో భాగంగా బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి రూపారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం.. ముందుగా జ్యోతి ప్రజ్వలన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సదస్సును ఉద్దేశించి ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించడంలోనూ, బడి మానేసిన డ్రాపౌట్ విద్యార్థులను తిరిగి బడిబాట పట్టించడంలోనూ సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో కేవలం ఉపాధ్యాయులే కాకుండా గ్రామస్తుల భాగస్వామ్యాన్ని కూడా పెద్ద ఎత్తున పెంచేలా పంచాయతీ పాలకవర్గాలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం దాతలను ప్రోత్సహించి గ్రామ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన, పూర్తి స్థాయి శిక్షణ పొందిన నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని ఎంఈవో రూపారాణి ఈ సందర్భంగా సర్పంచులకు వివరించారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, సన్నబియ్యంతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనం వంటి మెరుగైన సౌకర్యాలను కల్పిస్తోందని గుర్తుచేశారు. ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, సర్కారు బడుల్లో అడ్మిషన్ల సంఖ్యను రికార్డు స్థాయిలో పెంచేందుకు సర్పంచులు తమ వంతు సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం రిసోర్స్ పర్సన్ ఎస్. భాస్కర్.. పాఠశాలల అభివృద్ధికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సి న ఆచరణాత్మక చర్యలపై సర్పంచులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో విద్యా వాతావరణం పెంపొందించేలా తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ తాళ్ల ప్రణయ్, క్లస్టర్ రిసోర్స్ పర్స న్లు విద్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ కోచింగ్ విద్యార్థులకు మామిడి పండ్ల పంపిణీ

ఇనుగుర్తి, మే 13, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో వీఈడీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మర్ స్పెషల్ కోచింగ్ సెంటర్ లో బుధవారం నాడు రోజువారీగా ట్యూటర్ల బోధనా తరగతులు ముగిసిన అనంతరం విద్యార్థులకు అల్పాహారంగా మామిడికాయలను పంపిణీ చేశారు. ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు, పోలీస్ కానిస్టేబుల్ పెండెం వెంకన్న.. వృత్తిరీత్యా ప్రజల రక్షణ బాధ్యతలు నిరంతరం నిర్వహిస్తూనే, సామాజిక సేవలో భాగంగా తాను స్వయంగా సాగు చేసి, సంరక్షి ంచిన తోటలోని మామిడికాయలను విద్యాసంపార్జన కోసం వస్తున్న చిన్నారులకు వితరణగా అందించారు. తన ముద్దుల మనవరాలు చిరంజీవి పెండెం నివాన్షి చేతుల మీదుగా విద్యార్థులకు ఈ మామిడికాయలను పంపిణీ చేయించారు. సమాజ రక్షణతో పాటు సామాజిక స్పృహ కలిగిన వెంకన్నను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జంగా రూపారాణి, వీఈడీసీ చైర్మన్ దార్ల రామ్మూర్తి, బాధ్యులు విద్యాపురం నాగేశ్వరరావు, పాఠశాల ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మృతుని కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

నెల్లికుదురు మే 13 ప్రభాతవార్త :

అనారోగ్య కారణాలవల్ల ఇటీవల మృతి చెందిన మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పాశం దేవేందర్ కుటుంబాన్ని



మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత బుధవారం పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవేందర్ గ్రామంలో ప్రతి ఒక్కరితో సఖ్యతగా ఉండేవారని అందరికీ తలలో నాలుకల ఉంటూ పక్కవారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వారని గుర్తు చేసుకున్నారు ఆయన అకాల మృతి బాధాకరమన్నారు ఈ సందర్భంగా ఆమె వెంట బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కాసం వెంకటేశ్వర రెడ్డి మండల నాయకులు పాశం రమేష్ మాజీ సర్పంచ్ కనకం హైమావతి మహేందర్ నాయకులు కనకం వీరయ్య మురళి, రమేష్, అశోక్ తదితరులు ఉన్నారు

## ధాన్యం తరలింపు కై సహకరించండి

### ఆర్ టి ఓ వెంకటరెడ్డి

నెల్లికుదురు మే 13 ప్రభాతవార్త :

కొనుగోలు కేంద్రాలలో కాంటాలు నిర్వహించి గుట్టలుగా పడి ఉన్న ధాన్యం బస్తాల తరలింపులో సంబంధిత గ్రామాల ట్రాక్టర్ యజమానులు సహకరించాలని మహబూబాబాద్ ఆర్ టి ఓ వెంకటరెడ్డి కోరారు బుధవారం మండలంలోని నరసింహుల గూడెం, మునిగలవీడు, రామన్నగూడెం గ్రామాలలో పిఎసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తో కలిసి సందర్శించిన అనంతరం ట్రాక్టర్ యజమానులతో మాట్లాడారు మార్కెట్లలో ధాన్యం కాంటాలు నిర్వహించి లారీల కొరత వల్ల రైస్ మిల్లులకు తరలించకుండా బస్తాలు గుట్టలుగా పేరుకపోయి ఉన్నాయని ఏ గ్రామానికి ఆ గ్రామం లో ఉన్న ట్రాక్టర్ల యజమానులు సహకరించి ధాన్యం తరలించడానికి సహక రించాలని కోరారు దీనికి స్పందించిన ట్రాక్టర్ యజమానులు ఆయన కోరిక మేరకు ట్రాక్టర్లతో ఆయా గ్రామాలకు కేటాయించబడిన రైసుమిల్లులకు ధాన్యం బస్తాలను తరలిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన వెంట జిపిఓ లు కే నవీన్, ఎస్.కె అఫ్జల్ కొనుగోలు కేంద్రాల బాధ్యులు రైతులు ఉన్నారు



# చారిత్రక ఇనుగుర్తి ప్రభుత్వ బడికి పూర్వ వైభవం

**తిరిగి తెరుచుకోనున్న ఇనుగుర్తి జెడ్పీ పాఠశాల పశ్చిమ ద్వారం**

*ఇనుగుర్తి, మే 13, ప్రభాతవార్త:*

ఎంతో మంది ఆణిముత్యాలను సమాజానికి అందించిన ఇనుగుర్తి మండల కేంద్రంలోని చారిత్రక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తన పాత వైభవాన్ని సంతరించుకోనుంది. గత కొన్నేళ్లుగా మూతపడిన చావడి మెయిన్ బజారు వైపున్న ప్రధాన ద్వారం మళ్లీ విద్యార్థులకు స్వాగతం పలకడానికి సిద్ధమవుతోంది. ఈ మేరకు బుధవారం నాడు మండల విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగా రూపారాణి, స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్ తదితరులు క్షేత్రస్థాయిలో



పరిశీలన జరిపారు. చాలాకాలంగా వాడకంలో లేని ఈ గేటుకు అవసరమైన మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, అలాగే ఆకర్షణీయమైన పాఠశాల పేరుతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని వారు నిర్ణయించారు. ఒకప్పుడు వందలాది మంది విద్యార్థుల రాకపోకలతో నిత్యం కళకళలాడే ఈ పశ్చిమ ద్వారానికి ఘనమైన చరిత్ర ఉంది. సరిగ్గా ఇదే గేటు గుండా నడిచి వెళ్లిన ఎంతోమంది విద్యార్థులు.. తదనంతర కాలంలో అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారులుగా, ప్రముఖ కవులుగా, గొప్ప కళాకారులుగా, సమాజాన్ని ప్రభావితం చేసే మేధావులుగా ఎదిగి ఇనుగుర్తి గ్రామ కీర్తి ప్రతిష్టలను నలుదిశలా చాటారు. అయితే, వాస్తు దోషమనో లేదా ఇతర సాంకేతిక ఇబ్బందుల వలనో.. కారణాలు స్పష్టంగా తెలియకపోయినా గత కొంతకాలంగా ఈ చారిత్రక ద్వారానికి తాళం పడింది. దానికి ప్రత్యామ్నాయంగా పాఠశాల ఉత్తరం వైపు ఉన్న గేటును వినియోగిస్తున్నారు. కానీ, ప్రస్తుత ఈ ఉత్తర ద్వారం అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు భౌగోళికంగా అంత అనుకూలంగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ సమస్యను సకాలంలో గుర్తించిన గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం.. పాత జ్ఞాపకాలను గుర్తుకు తెస్తూ మెయిన్ గేటును పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరిగి పశ్చిమ ద్వారం తెరుచుకుంటుందన్న వార్తతో అటు విద్యార్థులతో పాటు ఇటు స్థానిక గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, క్రీడాకారులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బడికి పూర్వ వైభవం రావడం శుభపరిణామమని స్థానికులు ఆనందం పంచుకుంటున్నారు.

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహసిల్దార్

*నెల్లికుదురు మే 13 ప్రభాతవార్త :*

మండలంలోని వావిలాల, మునిగల వీడు, మదనతుర్తి, గ్రామాలలో బుధవారం స్థానిక తహసిల్దార్ చందా నరేష్ రైసుమిల్లులు పిఎసిఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కాంటాలు నిర్వహించిన ధాన్యం బస్తాల తరలింపులో రైస్ మిల్లర్లు జాప్యం చేయడం లారీల కొరత వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని త్వరితగతిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు జరుగుతున్న లోటుపాట్లపై తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు నిర్వాహకులు ధాన్యం కాంటాలు నిర్వహించడంలో కాంటాలు నిర్వహించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో జాప్యం వహించినట్లయితే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు రైస్ మిల్లర్లు ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వారికి సూచించారు ఈ సందర్భంగా ఆయన వెంట జిపిఓలు ఎస్.కె అఫ్జల్, ఎం బిక్షం, దివ్యభారతి సిబ్బంది నాగుల అనిల్ తదితరులు ఉన్నారు



# పాఠశాలల అభివృద్ధికి సర్పంచ్‌లు సహకరించాలి

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*




గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యాభివృద్ధికి ఆయా గ్రామాల సర్పంచ్‌లు పూర్తి స్థాయిలో సహకరించాలని మండల విద్యాధికారి అడెపు సుజాత కోరారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని సర్పంచ్‌లకు బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఎమ్మీఓ మాట్లాడారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను అన్ని రకాలుగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సర్పంచ్‌లు తమ వంతుగా సహకరించాలన్నారు. ఈ నూతన విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి 22 రకాల నాణ్యమైన బోధనా వస్తువులతో కూడిన కిట్స్ ప్రభుత్వం అందచేయనున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంతో పాటు విద్యార్థులకు డిజిటల్ విద్యను అందచేందుకు చర్యలు చేపడుతున్నదన్నారు. సర్పంచ్‌లకు మార్గదర్శకాల కోసం ప్రభుత్వం రూపొందించిన పది రకాల అంశాలపై రిసోర్స్‌పర్సన్స్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయులు సర్పంచ్‌లకు వివరించారు. ఈ అవగాహన సమావేశంలో స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్‌తో పాటు 19 మంది సర్పంచ్‌లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు సత్యనారాయణ, షాహిదలీ, ధర్మా, చంద, రిసోర్స్‌పర్సన్లు రవిచంద్ర, ఆదినారాయణ, మల్లేషం, శ్రీనివాస్, మనోహర్, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

విద్యుత్తుకు ప్రత్యామ్నాయంగా సోలార్ యూనిట్ల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్, పిఎం కుసుం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిజిరెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ కోరారు. సోలార్ యూనిట్ల ఏర్పాటుపై అవగాహన కలిగించేందుకు స్థానిక గ్రామపంచాయతి ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నివాసగృహాల శ్లాబులపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఉత్పత్తిని పొందేందుకు నిర్మించుకునే యూనిట్లకు అయే ఖర్చులో కిలోవాట్స్ వారీగా ప్రభుత్వ సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గృహ అవసరాల వినియోగానికి ఉపయోగించుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి ఆదాయం పొందవచ్చన్నారు. పిఎం కుసుమ్ ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవచ్చని, ప్రభుత్వ రుణ సాయంతో ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకొని రైతులు ప్రతి యేటా మంచి ఆదాయాన్ని పొందవచ్చన్నారు. గూడూరు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ మాట్లాడుతూ సోలార్ యూనిట్ల ఏర్పాటు వల్ల గృహ విద్యుత్ వినియోగాన్ని ఆదా చేసుకోవచ్చని, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రామసభలో వార్డు సభ్యురాలు శిరీష, విద్యుత్, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.






# పాఠశాలల అభివృద్ధికి సర్పంచ్ లే కీలకం

*గంగారం మే 13,ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు గంగారం మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్య ప్రమాణాల మెరుగుదల పై బుధవారం ఏహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సర్పంచ్, ఉపాధ్యాయులకు మండల అధికారులు వర్క్‌షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా ఎం ఇ ఓ రమాదేవి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి విద్యే పునాది అని ప్రభుత్వ పాఠశాల ల ను ఆదర్శ పాఠశాల గా తీర్చిదిద్దడం లో సర్పంచ్ ల పాత్ర ఎంతో కీలకమని, పాఠశాలల్లో మౌలిక వసతులు డిజిటల్ విద్య విస్తరణ విద్యార్థుల హాజరు విద్య ప్రమాణాల పెంపు పై ప్రత్యేక చర్యలు తీసుకోబడునని వారు అన్నారు అనంతరం సర్పంచ్ లను తహసీల్దార్, బాలకిషన్, ఎంఇఓ, రమాదేవి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు

# బడి మనదే... బాధ్యత సర్పంచులదే

*కొత్తగూడ మే 13 ప్రభాతవార్త :*

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్పంచులకు విద్యా కార్యక్రమాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని యం పీయుపీయస్ మండల కేంద్రంలో పాఠశాలలో నిర్వహించడం. కార్యక్రమంలో ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సర్పంచులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, షూ, టై, బెల్ట్.. మధ్యాహ్నం భోజనం తో పాటు, ఈ ఏడాది నుంచి ముఖ్య మంత్రి అల్పా హారం అందిచడం జరుగుతుందన్నారు. ఇన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని




తెలిపారు.!!!ఎం పీ డిఓ!!!మున్వర్ బేగ్ మాట్లాడుతూ..గ్రామ పాలన, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పాఠశాలపై సర్పంచులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాఠశాల సమస్యలు, విద్యార్థుల, ఉపాధ్యాయుల ఉపస్థితి గమనించలన్నారు. ఈ ఏడాది పదిలో కొత్తగూడ మండలం వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు, ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు నమోదు, బడి బయటి పిల్లలను పాఠశాలలో చేరేలా, సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. తహసీల్దార్ రాజు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నాణ్యతగా పెట్టించేలా పాఠశాలలో సర్పంచులు తరుచుగా పరిశీలించాలన్నారు. అంతే కాకుండా వారంలో ఒక రోజైన భోజనం రుచి చూడాలన్నారు. ప్రభుత్వం విద్యా శాఖ ద్వారా అందిస్తున్న పలు కార్యక్రమాలపై ఆర్ పీ లు సువర్ణపాక కృష్ణ, నెల్లుట్ల రాము పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలు ప్రజల విశ్వాస కేంద్రాలుగా మారాలి

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**విద్యా వికాసానికి ప్రజాప్రతినిధుల**

**భాగస్వామ్యం కీలకం**

**వర్ధన్నపేటలో ప్రత్యేక విద్యా**

**వారోత్సవాల వర్క్‌షాప్**

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే**

**నాగరాజు, కలెక్టర్ సత్య శారద**



వర్ధన్నపేట/మే 13 ప్రభాత వార్త

విద్యా రంగ అభివృద్ధిలో గ్రామస్థాయి ప్రజాప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ పాఠశాలలను ప్రజల విశ్వాస కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా బుధవారం వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన ప్రత్యేక విద్యా వారోత్సవాల అవగాహన వర్క్‌షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా ఐఏఎస్ పాల్గొన్నారు.

**విద్యా రంగమే ప్రభుత్వ ప్రాధాన్య**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకీకరించి, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అనేక సంస్కరణలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది. ప్రతి గ్రామంలో విద్యా వికాసం జరిగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజాప్రతినిధులకు సూచనలు**

పాఠశాలల అభివృద్ధి కేవలం ఉపాధ్యాయుల బాధ్యత మాత్రమే కాదని, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కోరారు. సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని పాఠశాలలను తరచూ సందర్శించి విద్యార్థుల హాజరు శాతం , విద్యా విషయమై అడిగి తెలుసుకుంటే విద్యార్థులు ఉపాధ్యాయులు దృష్టి సారిస్తారని అన్నారు.పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, తాగునీటి వసతి మరుగుదొడ్ల నిర్వహణ , మధ్యాహ్న భోజన నాణ్యత, గ్రామస్థాయిలో చదువుపై చైతన్య కార్యక్రమాల నిర్వహప్రజా పాలన ప్రగతికి బాటలు ప్రభుత్వం చేపడుతున్న 99 రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రతి శాఖను ప్రజలకు చేరువ చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. విద్యా వారోత్సవాల ద్వారా పాఠశాలల పట్ల సమాజానికి ఉన్న బాధ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ శిఖారాణి, ఫ్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డిఓ సుమ,ఎం.ఆర్.ఓ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓలతో పాటు వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల సర్పంచులు,కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, కమ్మి, దేవేందర్, వాణి, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**-జిల్లా ఎస్పీ శబరీష్**

మహబూబాబాద్ టౌన్,మే13,ప్రభాతవార్త:




ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బుధవారం గో రక్షకులు, హిందూ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు ప్రచారం చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లావ్యాప్తంగా ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని 24గంటలు పోలీసుల నిఘా కొనసాగుతుందని ప్రతి వాహనాన్ని క్షున్నంగా తనిఖీ చేస్తున్నామని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించాల్సిన నెంబర్లు. కంట్రోల్‌రూం- 8712656999, జిల్లా ఎస్పీ- 8712656900, మహ-బాద్ డిఎస్పి- 8712656904, తొర్రూరు డిఎస్పి- 8712656905, డయల్ -100కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు, కృష్ణకిషోర్ అధికారులు పాల్గొన్నారు.

# భౌతికశాస్త్రంలో ప్రసన్నరాణి కి డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో-ఎడ్యుకేషన్) ఒప్పంద అధ్యాపకురాలు దాసరి ప్రసన్న రాణి చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ నుండి భౌతికశాస్త్రంలో డాక్టరేట్‌ను అందుకున్నారు. డాక్టర్ దాసరి ప్రసన్నరాణి మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ ఆఫ్ స్మార్ట్ సోలార్ ఎనర్జీ సిస్టం" అనే అంశంపై యూనివర్సిటీ ఆచార్యులు ఆచార్య డి. సురేష్ పర్యవేక్షణలో తనసిద్ధాంత గ్రంథాన్ని పూర్తిచేశారు. డాక్టర్ ప్రసన్నరాణి ఆస్ట్రేలియాలో అంతర్జాతీయ పత్రాలు సమర్పించారు. డాక్టర్ ప్రసన్నరాణిని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# ఆచార్య వెంకటనారాయణకు అభినందనలు

ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్‌గా ఇటీవల కాలంలో నియమితులైన కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విశ్రాంత ఆచార్యులు ఆచార్య కూరపాటి వెంకట నారాయణకు శాతవాహన యూనివర్సిటీ మాజీవైస్ ఛాన్స్‌లర్ కేయూ అర్థశాస్త్రపు విశ్రాంత ఆచార్యులు ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందచేసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# రోడ్ల మీద అక్రమ వ్యాపారాలెన్నో

**ఇరుకు రోడ్లపై దందా**

**చోద్యం చూస్తున్న పోలీస్**

**పురపాలకం**

**పాత్ వేలు లేవు...**

**ఆర్ అండ్ బి అడ్రస్ లేదు**



( పరకాల ప్రభాతవార్త )

ప్రధాన రహదారులపైనే నడిరోడ్డు మీద తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్న పట్టింపు లేని పురకులు. ఒక సందులో స్టూల్ పెట్టుకుని టీకొట్టు నడిపించుకుంటూ జీవనం గడుపుతున్న ఒకరిని దయదాక్షిణ్యమని చూడకుండా తొలగించాలని ఆదేశించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరకాల నుంచి వెళ్లే ప్రధాన రహదారులైన హన్మకొండ, భూపాలపల్లి, హుజురాబాద్, ములుగుపల్లి రూట్లలో పురపాలక సంఘం ముందు ఉన్న పాత్ వే స్థలంలో తోపుడుబండ్లు, డేరాలు వేసుకుని పెద్ద మొత్తంలో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారిపై పురపాలకంతో పాటు ఏ ఒక్క శాఖాధికారులు సంవత్సరాలుగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పాత్ వేలను నిర్మించి పట్టణ రహదారులను సుందరీకరించాలనే హామీ, బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మించాల్సిన జంక్షన్ నిర్మాణం వెనుక అనేక కుట్రలు జరుగుతున్నాయి. ఇక్కడ ఇరుకు రోడ్డు. నిత్యం ప్రమాదాలు జరిగే రహదారులు నాలుగో జంక్షన్ ఏర్పాటు నుంచే వెళ్తుంటాయి. ఇక్కడి దుర్భర పరిస్థితులపై ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించింది లేదని అసలు రోడ్లు భవనాలు అనే శాఖ అనేది ఒకటి ఉందా అని జనం అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు జనం ఎదుర్కొంటున్న ప్రమాదాలు జరుగుతున్న పరకాల పురపాలక సంఘం, పరకాల పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. వీధుల్లో గానీ, నడిరోడ్డు మీద వెలిసిన తోపుడుబండ్లు, డేరాలను ఒకరు తీపి, మరొకరు చేదు అని కాకుండా సమానంగా, న్యాయంగా అన్నింటిని తొలిగించి జనాలకు న్యాయం చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. అదే సంపూర్ణ సార్థకత అనిపించుకుంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కులానికి ఇంత అంటే తలా పిడికెడు అన్న చందంగా చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. ఇది అందరూ హర్షించే చర్య అవుతుంది.

# పీవీ విజ్ఞాన వేదికను పీవీ జయంతి కి పూర్తి చేయాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**



భీమదేవరపల్లి: మే 13 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 101.052 లక్షల రూపాయలతో అదనపు తరగతి గదులు ,మౌలిక సదుపాయాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరలో పీవీ విజ్ఞాన వేదికను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మంత్రి సందర్శించారు. కేంద్రం నుండి వంగరలో నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపించామని, అది కూడా తొందరగా వచ్చే ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. పీవీ విజ్ఞాన వేదికను వచ్చేనెల పీవీ జయంతి వరకు పూర్తి చేసి కార్యక్రమాలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మంగ రామచంద్రం, మాడుగుల సంపత్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సర్పంచులు మాచర్ల కుమార్ స్వామి, గజ్జెల సృజన, జాలి ప్రమోద్ రెడ్డి, గోపగోని తిరుపతి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొల్లెల స్రవంతి, మొండయ్య, ఒల్లాల రమేష్, జిల్లా ఆ ది. కా ం గ్రె స్ భీమదేవరపల్లి తాసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, డీసీపీ దారా కవిత, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ , వంగర ముల్కనూర్ ఎస్ఐ లు దివ్య , రాజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాజిపేట్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జె.శ్యామ్ సుందర్

కాజిపేట్ మండల్ మే13(ప్రభాతవార్త)



ప్రస్తుత బదిలీల ప్రక్రియలో భాగంగా కాజీపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా జె.శ్యామ్ సుందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేట్ నగరంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రజలకు, అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్, జె.శ్యామ్ సుందర్ ను తోటి పోలీస్ సిబ్బంది, పలువురు ప్రముఖులు అభినందించారు.

## కాటారం ఆర్డీఓగా దొనకంటి రవీందర్ బాధ్యతల స్వీకరణ

కాటారం, మే 13, ప్రభాతవార్త



కాటారం ఆర్డీఓగా దొనకంటి రవీందర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు కాటారం సబ్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించిన మయాంక్ సింగ్ బదిలీ కాగా భూపాలపల్లి ఆర్డీఓ హరికృష్ణ ఇంచార్జ్ ఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం వెలువరించిన బదిలీల్లో భాగంగా కాటారం ఆర్డీఓగా దొనకంటి రవీందర్ బదిలీ పై వచ్చి ఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ రవీందర్ కు డీఏఓ మేకల రాజ్ ప్రకాష్, కార్యాలయ సిబ్బంది స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాదేవపూర్ మండలంలో ఘనంగా వివాహ వేడుక

**నూతన వధూవరులను ఆశీర్వదించిన పుట్ట మధు**

**బొమ్మపూర్ గ్రామంలో సందడి చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే..**

**వధూవరులకు ప్రత్యేక శుభాకాంక్షలు**

మహాదేవపూర్, మే 13, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో బుధవారం వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మాదరి రాజు, సోదరి పూజిత, ఆంజనేయుల వివాహ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు మంథని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెళ్లి పందిట్లోకి చేరుకున్న పుట్ట మధూకర్‌కు వధూవరుల కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన నూతన వధూవరులైన పూజిత ఆంజనేయులను కలిసి, అక్షి తలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షి స్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రాకతో బొమ్మపూర్ గ్రామంలోని వివాహ వేడుకల్లో రాజకీయ సందడి నెలకొంది. కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓ దొలకంటి రవీందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తహసిల్దార్ నాగరాజు

కాటారం, మే 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం నూతన రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన దొనకంటి రవీందర్‌ను బుధవారం కాటారం తహసిల్దార్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆయనను కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు నూతన ఆర్డీఓకు పూల బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు రెవెన్యూ అంశాలు, స్థానిక ప్రజల సమస్యలు, పరిపాలనా పరమైన ప్రగతిపై వారు కాసేపు చర్చించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. నూతన ఆర్డీఓ దొనకంటి రవీందర్ నేతృత్వంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిపాలనను సజావుగా సాగిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడానికి తమ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన ఆర్డీఓకు వివరించారు. కార్యక్రమంలో డీఏఓ రాజ్ ప్రకాష్, ఆర్ఐ వెంకన్న, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## నీట్2026 పేపర్ లీకేజీ విద్యార్థుల భవిష్యత్తుపై దాడి..!

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఎన్టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలి**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్)**

**జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్**

కాటారం, మే 13, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ 2026 పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని , ఆందోళనకరమైనదని పీక కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందన్నారు. రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్‌వర్క్ బయటపడినట్లు సమాచారం వచ్చిందని,వాట్సాప్ , టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని, తర్వాత అసలు ప్రశ్నాపత్రంతో వాటిలో 100కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని, పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ను ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాటారంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్ ) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ...దేశంలో ఇప్పటికే నిరుద్యోగం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత దాడి అని అన్నారు . పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయాయన్నారు . పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ సంబంధాల ఆధారంగా కొందరికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు . ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా మాఫియా కుట్ర అని అన్నారు. నీట్ 2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా, అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ లో జరుగుతున్న అవినీతి, నిరక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షాళన చేపట్టాలని, విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని, దేశ విద్యార్థులు,యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పాలకుల వైఖరిని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్ ) తీవ్రంగా ఖండిస్తోందన్నారు . విద్యను వ్యాపారంగా మార్చి, పరీక్షలను అవినీతి కేంద్రాలుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా రైతులు. విద్యార్థియువజన ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కిరణ్ హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు అయిత బాపు, దాసరి రమేష్, దారకొండ సూర్యశంకర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరి, మొక్కజొన్న కొయ్యలను కాల్చొద్దు

**జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు**

మల్హర్ రావు, మే 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వరి మరియు మొక్కజొన్న పంటల కోతలు తుది దశకు చేరిన ప్రస్తుత తరుణంలో జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల రైతు సోదరులు పంటలు కోయగా మిగిలిన కొయ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చవద్దని జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు తెలియజేశారు. రైతులు తమ పంట పొలాలలోని కొయ్యలను కాల్చడం ద్వారా భూమిలోని మిగులు ఎరువులు, పోషకాలు మరియు భూమికి మేలు చేసే సూక్ష్మ జీవులు నశించి భూమి చౌడుగా మారుతుందని తద్వారా పంటలు పండే సామర్థ్యం కోల్పోతుందని తెలిపారు. అదేవిధంగా వాయు కాలుష్యం జరిగి మనుషులకు శ్వాస కోశ వ్యాధులు వస్తాయని, భూమి యొక్క ఉష్ణోగ్రత పెరిగి వాతావరణ సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. రైతులు తమ యొక్క పంట కొయ్యల అవశేషాలను కట్టర్ యంత్రంతో చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి రోటవేటర్ సహాయంతో భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. తద్వారా భూమి యొక్క కర్బన శాతం పెరిగి తదుపరి పంటకు మెరుగైన దిగుబడి పొందవచ్చని డి ఏ ఓ తెలిపారు.

## మృతుల కుటుంబాలకు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గొర్ల బాపు పరామర్శ...

**50 కిలోల బియ్యం అందజేత...**

మహాముత్తారం, మే 13, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలో ఇటీవల చోటుచేసుకున్న మరణాలు స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపాయి. మండల కేంద్రానికి చెందిన భౌతు పోశయ్య, కొండా చంద్రమ్మలు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. సమాచారం అందుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు బుధవారం వారి నివాసాలను సందర్శించారు. మృతుల ఇళ్ల వద్ద జరిగిన దినకర్మ కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. వారికి కొండ గొర్ల బాపు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో ప్రభుత్వం మరియు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు తరఫున బాధిత కుటుంబాలకు తలా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. పరామర్శ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడితో పాటు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, మార్క బాపు గౌడ్, జాడి బాబు, రామటెంకి సడవలి, కొండ పోషయ్య, వార్డు మెంబర్ జనగాం రాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకుడు కొండ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆర్డీవో రవీందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈజీసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్

**ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు**

**తెలిపిన కాంగ్రెస్ నాయకులు....**

కాటారం, మే 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈజీసీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఆర్డీవో కార్యాలయంలో ఆయనను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో రవీందర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం పూల బొకే అందజేసి శుభాకాంక్షలు వ్యక్తంచేశారు. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల రాంనారాయణ, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్లగూడెంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు అజ్మీర ధరంసింగ్

## రైతులు మద్దతు ధర పొందేలా

## జీసీసీ ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు

## దళారులను నమ్మి మోసపోవద్దని పిలుపు

మహాముత్తారం, మే 13, ప్రభాతవార్త



మహాముత్తారం మండల పరిధిలోని బోర్లగూడెం గ్రామంలో బుధవారం వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గిరిజన సహకార సంస్థ (జీసీసీ ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని బోర్లగూడెం సర్పంచ్, బీఆర్ఎస్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అజ్మీర ధరంసింగ్ రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అజ్మీర ధరంసింగ్ మాట్లాడుతూ..రైతులు తాము పండించిన ప్రతి గింజను దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను రైతులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే తీసుకువచ్చి విక్రయించుకోవాలని కోరారు. కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సహకార సంస్థ అధికారులు, సొసైటీ సభ్యులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై సిపిఐ ఆగ్రహం

మరిపెడ,మే13,ప్రభాతవార్త:




మరిపెడ మండలకేంద్రంలోని అంగడి ఆవరణలో జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.డి అబ్దుల్ రషీద్ నీట్ పేపర్ లీకేజి ఘటనపై కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. పేపర్ లీకేజితో విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని, రీ ఎగ్జామ్ వలన విద్యార్థులు మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. లీకేజికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రీ ఎగ్జామ్ రాసే విద్యార్థులకు ఉచిత శిక్షణ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# చిన్నగూడూరులో విద్యావారోత్సవాలు

చిన్నగూడూరు,మే13,ప్రభాతవార్త:

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిన్నగూడూరు మండలంలో విద్యా వారోత్స వాలు నిర్వహించారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామాల సర్పంచ్‌లకు ఒక్కరోజు కార్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష్మశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మధ్యాహ్న భోజనం, పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, ప్రీ ప్రైమరి విదన, తల్లిదండ్రుల సమావేశం-సామాజిక అవగాహన, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, విద్యార్థుల సంక్షేమ పథకాల గురించి చర్చించినట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సు

మరిపెడ,మే13,ప్రభాతవార్త:



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మరిపెడలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, గ్రామ సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవో అనితా దేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ప్రగతిశ్రీపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ సునీతారవీందర్‌రెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, రాబోయే విద్యాసంవత్సరం నుండి ప్రారంభించనున్న నూతన కార్యక్రమాలపై వివరించారు. అల్పాహారం పథకం, వెల్‌కం కిట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా స్కూల్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో ప్రత్యేక అతిథులుగా ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జూన్ 1 నుండి 14వరకు బడిబాట

మహబూబాబాద్ రూరల్,మే13,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుండి 14వరకు జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ రాష్ట్రంలోని బాలబాలికలకు విద్యను అందుబాటులోకి తీసుకురావడం, పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచడం, డ్రాపౌట్‌లు తగ్గించడం, ఇంటింటికి తిరిగి పిల్లలను బడిలో చేర్పించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలే ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు అందరు భాగస్వాములు కావాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి



గార్ల,మే13,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములై కృషిచేయాలని మండల విద్యాశాఖ అధికారి మాంకిడి వీరభద్రరావు కోరారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సర్పంచ్‌లకు ఏర్పాటు చేసిన శిక్షణ, అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాక అనువైన తరగతి గదులు, సువిశాలమైన క్రీడాస్థలం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులతో పాటు తమవంతు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ పార్వతిహతిరాంనాయక్, గంగావత్ రాంసింగ్‌నాయక్, భుక్య రాంసింగ్‌నాయక్, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, గోపాలపురం హెడ్‌మాస్టర్ స్వరూపరాణి, కిషోర్, శ్రీను, హెచ్.ఎంలు చంద్రమోహన్, సత్యనారాయణ, సిఆర్పీలు, ఎంఆర్పీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి

## పాడె మోసిన,జంగా.రాఘవరెడ్డి

కాజీపేట్ మండల్ మే13(ప్రభాతవార్త)



రాజకీయం అంటే కేవలంపదవులు.అధికార దర్పం మాత్రమే కాదు.అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్, చైర్మన్, జంగా. రాఘవరెడ్డి, నిరూపించారు. టేకులగూడెం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ.తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఆదిరాల.సత్యం అకాల మరణం ఆయనను తీవ్రంగా కలచివేసింది. బుధవారం 64 డివిజన్ టేకులగూడెంలోని జరిగిన,ఆదిరాల.సత్యంఅంత్యక్రియల్లో జంగా. రాఘవరెడ్డి పాల్గొన్న తీరు అక్కడున్న వందలాది మంది కళ్లను చెమర్చింది.ప్రధాన అనుచరుడి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జంగా. రాఘవరెడ్డి. అత్యంత,సన్నిహితుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్టీకిఅంకితభావంతో పనిచేసిన ప్రధాన అనుచరుడు.ఈ వార్తెలుసుకున్న ఆయన వెంటనే మృతుడి నివాసానికి చేరుకుని కుటుంబ,సభ్యులను,పరామర్శించారు.మృతదేహంపై పూలమాల వేసి,నివాళులర్పించారు,కన్నీటి పర్యంతమై తనప్రియ,అనుచరుడి సేవలను,స్మరించుకున్నారు.అంత్యక్రియల వరకు స్వయంగా పాల్గొని,పాడె మోసి తఅనుబంధాన్ని చాటుకున్నారు.ఈ దృశ్యాలు అక్కడున్న వారందరినీ భావోద్వేగానికి గురి చేశాయి.ఈ సందర్భంగా జంగా. రాఘవరెడ్డి. మాట్లాడుతుతఆదిరాల.సత్యం నా రాజకీయ ప్రయాణంలో కేవలం అనుచరుడు మాత్రమే కాదు, కుటుంబ సభ్యుడిలా నాతో నడిచిన వ్యక్తి. ఆయన లేని లోటు ఎప్పటికీ తీరదు.కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతితెలియజేస్తూ,అన్ని విధాలుగా అండగా ఉంటాను"అని అన్నారు.ఈ అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, టేకులగూడెం గ్రామంలోని స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మృతుడికి కన్నీటి నివాళులు అర్పించారు.

# నీటి ఎద్దడిని తీర్చిన గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్

భీమదేవరపల్లి: మే 13(ప్రభాత వార్త)





హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామములో గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ నీటి ఎద్దడికి చర్యలు తీసుకొని ప్రజలకు భాస్కర్ రావు సహకారంతో నీటి ఎద్దడికి రెండు బోర్లు వేయించారు. కావేరీ సీడ్స్ అధినేత గుండవరం వెంకట భాస్కర్ రావు తన సొంత నిధులను కేటాయించి గత 20 రోజుల క్రితం రెండు బోర్లు వేసి బుధవారం రోజున మోటార్లను బిగించి భాస్కర్ రావు అధేశానుసారం కావేరి సీడ్స్ ఆధ్వర్యములో గ్రామ ఉపసర్పంచ్ బోడిగే శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు , వార్డ్ సభ్యులు బొల్లంపల్లి షెడెక్, సంగ అయిలయ్య, కాసనగోట్టు సాయిరాం, మంద పద్మ,ములుగు కవిత గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గుండవరం భాస్కర్ రావు ను గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మురుగునీటిలా వస్తున్న మిషన్ భగీరథ నీరు

## లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలి

ఆత్మకూరు ప్రభాతవార్త మే 13

మండలంలోని పలు గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు మురుగునీటిలా వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన పథకంలో ఇలా కలుషిత నీరు రావడం పట్ల గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో పైపులైన్లు లీకేజీ కావడం, డ్రైనేజీ నీరు కలిసే అవకాశం ఉండటంతో నీరు రంగు మారి దుర్వాసన వస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఈ నీటిని తాగడానికి, వంటకు ఉపయోగించలేక ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే గ్రామాల్లో నీటి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని, పైపులైన్ లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.